APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 70 | ఆగస్టు 01 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## ఏపీ ఓటరు జాబితా ముసాయిదా విడుదల..

అమరావతి : రాష్ట్రంలో 3.71 కోట్ల మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని ఏపీ ఎన్నికల సంఘం సీఈవో వివేక్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎస్ఐఆర్ ముసాయిదా ఓటరు జాబితాను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో వివేక్ యాదవ్ మాట్లాడారు. ఈ ముసాయిదా జాబితాను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) నెట్ యాప్, సీఈవో వెబ్‌సైట్‌లలో పరిశీలించ వచ్చునని ఓటర్లకు ఆయన సూచించారు. మొత్తం 4.16 కోట్ల మంది ఓటర్ల ఉన్నారని.. వారిలో 89.22% మంది ఫారాలు సమర్పించారని ఆయన తెలిపారు. అయితే 15.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించామని వివరించారు. 22.30 లక్షల మంది శాశ్వత చిరునామా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు కనుగొన్నామని చెప్పారు. 7.37 లక్షల మంది ఓటర్ల పేర్లు రెండు, మూడు చోట్ల నమోదయ్యాయని పేర్కొన్నారు.

## కరాచీలో 'ధురంధర్' సీన్ రిపీట్

కరాచీ: పాకిస్థాన్‌లోని కరాచీలో గ్యాంగ్‌స్టర్, నిషేధిత పీపుల్స్ అమన్ కమిటీ మాజీ చీఫ్ ఉజైర్ బలోచ్ సోదరుడు జుబైర్ బలోచ్‌పై కాల్పులు జరిగాయి. గురువారం సాయంత్రం జుబైర్ తన ఇంటి బయట ఉన్న సమయంలో మోటార్‌సైకిల్‌పై వచ్చిన దుండగులు అతడిపై కాల్పులకు తెగబడినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో జుబైర్ ఛాతి, పొత్తికడుపులో బుల్లెట్లు దిగాయి. తీవ్రంగా గాయపడిన అతడిని కరాచీలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాల్పుల ఘటనలో మరో ఇద్దరు పాదచారులు కూడా గాయపడినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ పోలీసుల కథనం ప్రకారం.. ముఖాలకు ముసుగులు ధరించి వచ్చిన దుండగులు జుబైర్‌పై కాల్పులు జరిపారు. అయితే ఓ దుకాణదారుడు వారిపై ఎదురు కాల్పులు జరపడంతో నిందితులు పరారయ్యారు. ఘటన సమయంలో జుబైర్ తన ఇంటి బయట ఉన్నట్లు సీనియర్ పోలీసు అధికారి సయ్యద్ అసద్ రజా వెల్లడించారు.

# భారత్‌కు జిన్‌పింగ్ రాక?

### బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశం!




చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌ను సందర్శించే అవకాశమున్నట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆయన హాజరయ్యే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటన ఖరారైతే.. 2020లో గల్వాన్ లోయలో భారత్–చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ అనంతరం జిన్‌పింగ్ భారత్‌కు రావడమిదే తొలిసారి కానుంది. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి నెలకొన్న ఉద్రిక్తతలు, గల్వాన్ ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం సైనిక, దౌత్య స్థాయిలో పలు దఫాలుగా చర్చలు కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య దౌత్య చర్చలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ త్వరలో చైనాలో పర్యటించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. అలాగే భారత్–చైనా సరిహద్దు వ్యవహారాలపై వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ సమావేశం కూడా జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు సరిహద్దు వివాదంపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య త్వరలో సమావేశం నిర్వహించే అవకాశముంది. సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొత్త నిపుణుల బృందం, వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేయాలని ఇటీవల ఇరు దేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరిచుకుంది. జిన్‌పింగ్ భారత పర్యటన ఖరారైతే.. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత్, చైనా నాయకుల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశముంది. సరిహద్దు వివాదం, ప్రాంతీయ భద్రత, ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం వంటి కీలకాంశాలు చర్చకు రావచ్చు. అయితే.. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు ఇటు ఢిల్లీ గానీ, అటు బీజింగ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనా విడుదల చేయలేదు.

# 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల రద్దు

### నామినేటెడ్ సభ్యుల తొలగింపు




అమరావతి : ఏపీలోని యూనివర్సిటీల పాలనలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్లను రద్దు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన నామినేటెడ్ సభ్యులను తొలగించింది. ఈ మేరకు ఆయా విశ్వవిద్యాలయాల గవర్నింగ్ బాడీల రద్దుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్లాజ్–2 కింద నియమితులైన పాలక మండలి సభ్యులపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పదవీ రీత్యా కొనసాగుతున్న సభ్యులకు ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. క్లాజ్–1 కింద ఉన్న ఎక్స్–ఆఫిషియో సభ్యులు యథావిధిగా కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది. విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ)కు కొత్త పాలక మండలిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో కూడా కొత్త పాలక మండళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## చంద్రబాబు దార్శనికత వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగునీరు

కాకినాడ : ఏలేరు ఆయకట్టుకు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకమే వరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లోని ఏలేరు పరివాహక ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గోదావరి వరద జులైలోనే 6 వేల క్యూసెక్కులకు పడిపోయిందని.. ప్రతి నీటి బొట్టునూ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనిశ్చిత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులంతా విధిగా పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు. అనుమతుల కోసం వేచి చూడకుండా ఏలేరు, పిఠాపురం కాలువల్లో తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలువల ప్రక్షాళనకు నిధుల కొరత లేదని.. అవసరమైతే కేబినెట్‌లో ర్యాటిఫికేషన్ చేస్తామని మంత్రి వివరించారు. ఏలేరు రిజర్వాయర్‌లో ఉన్నది 8 టీఎంసీలే అని.. అందులో 6 టీఎంసీలు డెడ్ స్టోరేజ్‌లో ఉ ందన్నారు. పోలవరం ఎడమ కాలువ ఆఫ్–టేక్ ద్వారా ఏలేరుకు ప్రత్యామ్నాయంగా నీటిని తరలిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికత వల్లే ఎల్‌నినో పరిస్థితుల్లోనూ ఏలేరు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు.

# స్పెయిన్ సరిహద్దుకు వేలాది వలసదారులు..

### సైన్యాన్ని రంగంలోకి దించిన ప్రభుత్వం..




ఉత్తర ఆఫ్రికా పైనున్న స్పెయిన్‌కు చెందిన సెఉటా సరిహద్దు వద్ద ఒక్కసారిగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆఫ్రికాలోని మొరాకో వైపు నుంచి వేలాది మంది వలసదారులు ఏకకాలంలో సరిహద్దులను దాటుకుని స్పెయిన్‌లోకి ప్రవేశించేందుకు యత్నించడంతో అక్కడ తీవ్ర అలజడి చెలరేగింది. సముద్ర మార్గంలో ఈదుకుంటూ ట్యూబ్‌ల సహాయంతో సరిహద్దులను దాటేందుకు ప్రయత్నిస్తుండగా.. మరికొందరు భూసరిహద్దు వద్ద ఉన్న గేట్లను నెట్టుకుంటూ లోపలికి పరుగులు తీశారు. ఈ అపూర్వమైన చొరబాట్లతో ఆందోళన చెందిన స్పెయిన్ ప్రభుత్వం వెంటనే అత్యవసర చర్యలు చేపట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనపు పోలీసులతో పాటు సైనిక బలగాలను రంగంలోకి దించింది. సెఉటా, మెలిల్లా ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉద్విగ్న పరిస్థితులు స్పెయిన్ ప్రభుత్వ టెలివిజన్ టీవీఈ కథనం ప్రకారం.. ఒక్క రోజు వ్యవధిలోనే సుమారు 2,000 నుంచి 3,000 మంది వలసదారులు సెఉటాలోకి అక్రమంగా ప్రవేశించినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, స్థానిక ప్రత్యక్ష సాక్షుల కథనాలు అక్కడ నెలకొన్న దారుణ పరిస్థితిని కళ్లకు కడుతున్నాయి. మొరాకో వైపు ఉన్న ఫ్నిడెక్ ప్రాంతంలో వలసదారుల గుంపును చెదరగొట్టేందుకు అక్కడి భద్రతా బలగాలు వాటర్ కానన్లను ఉపయోగించాయి. స్పెయిన్‌కు చెందిన మరొక ఉత్తర ఆఫ్రికా ప్రాంతమైన మెలిల్లా సరిహద్దులో కూడా వలసదారులు చొరబడేందుకు యత్నించడంతో హింసాత్మక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలు వాహనాలు దగ్ధమయ్యాయి. మానవ హక్కుల సంస్థల నివేదికల ప్రకారం.. ఈ ఘర్షణల్లో వలసదారులతో పాటు భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. గత కొన్ని నెలలుగా సముద్ర మార్గంలో అక్రమంగా ప్రవేశించే ప్రయత్నాల్లో 60 మందికి పైగా వలసదారులు ప్రాణాలు కోల్పోగా తాజాగా మరో తొమ్మిది మృతదేహాలు లభించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రధాని పర్యటన.. సైన్యం రంగప్రవేశం ఈ సంక్షోభాన్ని తీవ్రంగా పరిగణించిన స్పెయిన్ ప్రభుత్వం వెంటనే స్పందించింది. పరిస్థితిని సమర్థవంతంగా అదుపు చేయడానికి ప్రత్యేక పోలీసు బలగాలతో పాటు సుమారు 60 మంది సైనికులను అత్యవసరంగా సెఉటాకు పంపించింది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్, అంతర్గత వ్యవహారాల మంత్రి ఫెర్నాందో గ్రాండే-మార్లాస్కాతో కలసి సెఉటాను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించనున్నట్లు ప్రకటించారు. రాజకీయ దుమారం.. వైట్ హౌస్ స్పందన ఇటీవల స్పెయిన్ ప్రభుత్వం సరైన పత్రాలు లేని సుమారు 5 లక్షల మంది వలసదారులకు చట్టబద్ధ హోదా కల్పించేందుకు ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయమే వలసదారులను మరింత ప్రోత్సహిస్తోందని అక్కడి ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. కన్జర్వేటివ్ పీపుల్స్ పార్టీ నాయకుడు అల్బెర్టో నునెజ్ ఫెయిజో ఈ ఘటనను ఏకంగా "జాతీయ భద్రతా సంక్షోభం"గా అభివర్ణించారు. ఈ పరిణామంపై అంతర్జాతీయంగా కూడా చర్చ నడుస్తోంది. అమెరికా వైట్ హౌస్ ఈ ఘటనపై స్పందిస్తూ.. యూరప్‌లో గ్లోబలిస్ట్, అతివామపక్ష వలస విధానాలు కొనసాగితే ఇలాంటి సంక్షోభాలు తప్పవని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా కాలంగా హెచ్చరిస్తున్నారని గుర్తు చేసింది. ప్రస్తుతం స్పెయిన్‌లో జరుగుతున్న పరిణామాలు ఆ హెచ్చరికలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొంది. స్పెయిన్ ప్రభుత్వం ఈ విమర్శలపై స్పెయిన్ ప్రభుత్వం స్పందిస్తూ.. ఈ భారీ వలసల వెనుక మానవ అక్రమ రవాణా ముఠాల హస్తం ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేసింది. అక్రమంగా సరిహద్దులు దాటి లోపలికి వచ్చిన వారిని చట్టప్రకారం వారి సొంత ప్రాంతాలకు తిరిగి పంపిస్తామని స్పష్టం చేసింది. సరిహద్దుల్లో భద్రతను పునరుద్ధరించడానికి.. పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు మొరాకో ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ చర్యలు ముమ్మరం చేసినట్లు వెల్లడించింది.

# మోదీని చూసి నేర్చుకోండిరా 'పాకీ'లు..

ఇరు పొరుగు దేశాల మధ్య బోర్డర్ దగ్గర తూటాల శబ్దాలు వినిపించడం పాత కథ. కానీ ఇప్పుడు పాకిస్థాన్‌లో సరికొత్త సెటైర్ల వర్షం కురుస్తోంది. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లో ముద్దలు తింటుంటే.. బయట ఆయన సోదరి అలీమా ఖానుమ్ ఇచ్చే "ఉచిత రాజకీయ పాఠాలు" అక్కడి పాలకులకు దిమ్మతిరిగేలా చేస్తున్నాయి. తాజాగా ఆమె సొంత దేశపు పాలకులను ఉద్దేశించి "కాస్త పక్క దేశంలోని మోదీ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోండి రా నాయనా" అంటూ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో కామెడీ హాట్ కేక్‌లా మారింది. జైలు సీన్... బయట అక్కమ్మ డ్రామా పాకిస్థాన్‌లో ఎవరైనా నోరెత్తితే చాలు వెనకాలే జీపు వచ్చి నిలబడటం, లోపల వేసి 'ట్రీట్‌మెంట్' ఇవ్వడం అక్కడ కామన్ సీన్. విద్యార్థులు తమ హక్కుల కోసం రోడ్డెక్కితే అరెస్టులు, బెదిరింపులు, లాఠీఛార్జీలు వెల్కమ్ చెప్తాయి. ఈ రచ్చనంతా చూసి విసిగిపోయిన అలీమా అక్కమ్మ.. "ప్రజాస్వామ్యం అంటే లాఠీలు ఝుళిపించడం కాదు.. కాస్త ప్రజల గొంతు వినడం " అంటూ క్లాస్ పీకారు. అంతటితో ఆగితే అది పాకిస్థాన్ రాజకీయం ఎందుకవుతుంది? "అదిగో భారత్‌లో చూడండి.. విద్యార్థులు నిరసనలు చేస్తే మోదీ సర్కార్ స్పందిస్తోంది. మనవాళ్ళేమో జైలు తలుపులు తెరుస్తున్నారు. కాస్త మోదీని చూసి నేర్చుకోండి" అని బాంబు పేల్చారు. దాంతో పాక్ పాలకులకు ఒక్కసారిగా షాక్ కొట్టినట్లయింది. అలీమా దెబ్బకు పాకిస్థాన్ అధికార పక్ష నేతలకు ఎక్కడో కాలిపోయింది. "మనల్ని పోయి పోయి భారత్‌తో పోలుస్తుందా? అసలు ఆ మాట అనడానికి ఎంత ధైర్యం?" అంటూ టీవీ డిబేట్లలో మైకులు విరగ్గొడుతున్నారు. మరోవైపు ఇమ్రాన్ మార్క్ 'పీటీఐ' బ్యాచ్ మాత్రం "అవును మరి. మన పాలకులకు ఆ మాత్రం జ్ఞానం ఉంటే కదా!" అంటూ ఈ కామెంట్లను ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా సెటైర్లు: "పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం అంటే.. మీటర్ లేని ఆటో లాంటిది.. ఎటు పోతుందో ఎవరికీ తెలీదు!" అంటూ నెటిజన్లు అలీమా కామెంట్లను విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. భారత్‌లో పేపర్ లీక్‌లు, విద్యా సంబంధిత అంశాలపై విద్యార్థులు రోడ్డెక్కితే ప్రభుత్వం స్పందించి విచారణలు, సంస్కరణల దిశగా అడుగులు వేసింది.. కానీ పాకిస్థాన్‌లో మాత్రం పరిష్కారాలు ఉండవు, కేవలం ప్రతీకారాలే ఉంటాయి.. అందుకే అలీమా గారు భారత్‌ను ఉదాహరణగా చూపిస్తూ పాక్ పాలకుల చొక్కా పట్టుకుని నిలదీశారు. ఏది ఏమైనా "మోదీ సర్కార్‌ను చూసి నేర్చుకోండి" అనే




ఒక్క డైలాగ్‌తో పాకిస్థాన్ రాజకీయాల్లో రచ్చ లేపిన అలీమా ఖానుమ్, అక్కడి పాలకులకు భలే ఉక్కపోత తెప్పించారు. ఈ ఉచిత సలహాని పాక్ పాలకులు సీరియస్‌గా తీసుకుంటారా లేక ఎప్పటిలాగే ఇమ్రాన్ ఖాన్ పక్కన ఆమెకు కూడా రూమ్ బుక్ చేస్తారా అనేది వేచి చూడాల్సిందే..

## ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

హైదరాబాద్, : ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. UPI లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు.

# బీజేపీకి షెహజాద్ పూనావాలా రాజీనామా




న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా పార్టీ వీడారు. తాజాగా, తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో షెహజాద్ బీజేపీని వీడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాజీనామా నేపథ్యంలో ఆయన గురువారం తన ఎక్స్ ఖాతాలో బయో వివరాలు మార్చేశారు. 'జాతీయ అధికార ప్రతినిధి' హోదాను తొలగించారు. షెహజాద్ పూనావాలా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధిగా చాలా యాక్టీవ్‌గా ఉండేవారు. బీజేపీ తరపున తరచుగా టీవీ డిబేట్లలో పాల్గొనేవారు. షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రయాణం మొదలుపెట్టారు. ఆయన 2017లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను బహిరంగంగా వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీని ఎన్నుకునే ప్రక్రియ అంతా ఒక నాటకమని, అది ముందే ఖరారైన వ్యవహారమని షెహజాద్ పూనావాలా తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీలో ప్రజాస్వామ్యం లేదని, అర్హత ఆధారంగా కాకుండా కేవలం కుటుంబ నేపథ్యం ఆధారంగానే పదవులు ఇస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ తన పదవికి రాజీనామా చేసిన తర్వాతే నిష్పక్షపాతంగా ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు జాతీయ అధికార ప్రతినిధి పదవిని కల్పించింది. దాదాపు 8 ఏళ్ల తర్వాత ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేశారు. అయితే, ఆయన ఏ కారణాలతో పార్టీని వీడారన్నది అధికారికంగా తెలియరావాల్సి ఉంది.

# గోదావరి వరద ఉధృతి..

### అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరిక



గోదావరి పరీవాహక జిల్లాల్లో వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితుల నేపథ్యంలో నదిలో స్నానం చేయడం, చేపలు పట్టడం వంటి పనులకు వెళ్లవద్దని హెచ్చరించారు. అలాగే వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో లవ్‌ప్రీత్ సింగ్‌కు రజతం

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఎనిమిది పతకాలతో విజయవంతంగా ముగించింది. పురుషుల 110ం కిలోల విభాగంలో భారత అథ్లెట్ లవ్‌ప్రీత్ సింగ్ రజత పతకం సాధించాడు. గ్లాస్గో వేదికగా జరిగిన ఈ పోటీల్లో భారత్ ఒక స్వర్ణం, ఆరు రజతాలు, ఒక కాంస్యాన్ని కైవసం చేసుకుంది. లవ్‌ప్రీత్ స్నాచ్‌లో 176 కిలోలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డును సమం చేశాడు. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 212 కిలోలు లిఫ్ట్ చేసి మొత్తంగా 388 కిలోలు ఎత్తాడు. అయితే న్యూజిలాండ్‌కు చెందిన డేవిడ్ ఆండ్రూ లిటి చివరి ప్రయత్నంలో 223 కిలోలు ఎత్తి మొత్తం 389 కిలోలతో స్వర్ణాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో లవ్‌ప్రీత్ ఒక్క కిలో తేడాతో రజతంతో సరిపెట్టుకున్నాడు. బర్మింగ్‌హామ్ 2022లో కాంస్యం సాధించిన అతడు ఈసారి రజతంతో తన ప్రదర్శనను మెరుగుపర్చుకున్నాడు.

# సీతానగరం పోలీస్ స్టేషన్ కి ఇన్చార్జిగా గోకవరం ఎస్ఐ నాగమణి



గోకవరంజులై 31 జి ఎస్ బి వార్త : గోకవరం పోలీస్ స్టేషన్ సంబంధించి గోకవరం ఎస్సై నాగమణి కోరుకొండ సిఐ మూర్తి ఆదేశాల మేరకు ఈరోజు సీతానగరం పోలీస్ స్టేషన్లో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు అలాగే ఎస్సై నాగమణి మాట్లాడుతూ సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి క్రైమ్ లు లేకుండా చూస్తాను అని ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ప్రతిరోజు రాత్రి 10 నుంచిపోలీస్ స్పెషల్ డ్రైవ్ ఉంటుందని శుక్రవారం మీడియాకి తెలిపారు.

# విషాదంలో ఉన్న కుటుంబానికి అండగా కంబాల శ్రీనివాసరావు

### తక్షణ సాయంగా రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యం అందజేత..



గోకవరంజులై 31 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలం, తంటికొండ గ్రామానికి చెందిన రాయి చిన్నారావు గారి, భార్య శ్రీమతి రాయి నాగమణి గారు ఇటీవలే మృతి చెందారు. ఈ విషయాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ.5,000 నగదు, 25 కిలోల బియ్యం అందించాలని నిర్ణయించారు. ఆ సహాయాన్ని మృతురాలి కుమారులు రాయి నాగబాబు, రాయి వీరబాబు గార్లకు అందజేయాలని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులకు సూచించారు. ఆయన ఆదేశాల మేరకు తుమ్మల బుజ్జి, పాపోలు గనిరాజు, పదిలం చక్రరావు, మంగరాతి పద్దరాజు, నెల్లి శ్రీను బాధిత కుటుంబాన్ని పరామర్శించి. రూ.5,000 నగదు మరియు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, అవసరమైన ప్రతి సహాయం అందిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. కంబాల శ్రీనివాసరావు గారి మానవతా దృక్పథాన్ని కుటుంబ సభ్యులు అభినందిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ. 12 లక్షలతో డ్రైనేజీ కల్వర్టు నిర్మాణం

### శంకుస్థాపన చేసిన 35వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోపిశెట్టి బూరయ్య



కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలోని 35వ డివిజన్ సూర్యారావుపేట, నూకలమ్మ గుడి సమీపంలోని దూసర్లపూడి వారి వీధి వద్ద డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక 35వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోపిశెట్టి బూరయ్య ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ గోపిశెట్టి బూరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రజల సౌకర్యార్థం సుమారు రూ. 12 లక్షల వ్యయంతో ఈ డ్రైనేజీ కల్వర్టు నిర్మాణం చేపడుతున్నామని, రాబోయే రెండు వారాల్లో ఈ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పసుపులేటి వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, చెన్నంశెట్టి గోవిందరాజులు, జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జి మనోహర్ గుప్తా, ఉదయ భాస్కర్, పసుపులేటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన గండి పోచమ్మ తల్లి గుడి



దేవీపట్నం జూలై 31 జిఎస్బి వార్త : ఏజెన్సీ ప్రాంతమైన పోలవరం జిల్లా లోని దేవీపట్నం మండలంలో ఉన్న ప్రస్తుత పుణ్యక్షేత్రమైన గం డి పోచమ్మ ఆలయం నీట మునిగింది. ఇటీవల గోదావరి కీ వరదలు రావడంతో పోలవరం బ్యారేజీ సమీపోలో ఉన్న పోచమ్మ గండి గుడి కి పోలవరం బ్యారేజ్ బ్యాక్ వాటర్ గోదావరిపా శమ్మ అమ్మ తల్లి ఆలయాన్ని ముంచి వేసింది. పోచమ్మ తల్లి ఆలయంలో మునిగిపోవడంతో పాటు ఏ సమీపంలో ఉన్న మన్నా పల్లు దుకాణాలు కూడా నీట మునిగాయి. దుకాణదారులు తమ దుకాణాల్లో వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయారు. దేవీపట్నం నుండి పాపికొండల మీదుగా పేరంటాలపల్లి వెళ్లే పలు లాంచీలు కూడా ఇరిగేషన్ అధికారులు నిలిపించి వేశారు ప్రస్తుతం గోదావరి వరద ఉధృతంగా ఉన్నందున భక్తులు ఎవరు పోచమ్మ తల్లి ఆలయానికి రావద్దు అని భక్తులు వరద తగ్గిన తర్వాత ఆలయానికిరా వాలని ఆలయని కీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని కమిటీ సభ్యులు తెలిపారు



# పోలవరం ఎడమ కాలువ పనులను పరిశీలించిన మంత్రి



జగ్గంపేట జూలై 31 బి ఎస్ బి వార్త : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ తో కలిసి కిర్లంపూడి మండలం కృష్ణవరం వద్ద పోలవరం ఎడమ కాల్వ వద్ద జరుగుతున్న పనులను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు.. అనంతరం పురుషోత్తం పట్నం ఎత్తిపోతల పథకం స్టేజ్ 2 పంపింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అనంతరం తొండంగి మండలం బెండపూడి వద్ద ఎన్ హెచ్ క్రాసింగ్ ల దగ్గర వంతెన ల నిర్మాణ పనుల ను మంత్రి పరిశీలించ నున్నారు. మంత్రి వెంట ఈ ఎన్ సి నరసింహ మూర్తి, ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు,ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్, పోలవరం ఎస్ఈ ఏసు బాబు,డి సి సి బి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కోటా నాని బాబు, ఇరిగేషన్ సిఈ చిన్నబాబు,ఈ ఈ రామకృష్ణ, శేషగిరి, డిఈ ఆనంద్, ప్రజా ప్రతినిధులు కలరు...

# కరప లో జర్నలిస్ లు హక్కులు పై డిమాండ్



కరప (జిఎస్ బి వార్త) : జర్నలిస్టుల కు ప్రభుత్వం న్యాయమైన కోరికలు నెరవేర్చాలని కరప ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.రాష్ట్ర ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ సంఘం ఆదేశాలు తో శుక్రవారం కరప తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు తుమ్మల పల్లి సత్తిబాబు, గునిపే శోభన్ బాబు ఆధ్వర్యంలో అధికారులు కు వినతి అందించారు. ప్రభుత్వం హామీలు ఇచ్చిన దీర్ఘకాలిక డిమాండ్ల సాధన కు జర్నలిస్టులు శుక్రవారం జర్నలిస్ట్ ల హక్కులు రోజుగా ఆందోళన చేశారు. ఈ సందర్బంగా కరప తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు . ఇళ్ల స్థలాలు, మీడియా కమిషన్ ఏర్పాటు, హైపవర్ కమిటీ నియామకం తదితర డిమాండ్ల తో ఆందోళన చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రతినిధి తుమ్మలపల్లి చందన నగేష్ , అడపా శ్రీనివాస్, సాదే వీరాఘవులు,గుబ్బల ప్రసాద్, బాబులు, మెండు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు :

### కాకినాడ జిల్లా DIEO జ్యోతుల రాంబాబు




కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (ణ×జూ) జ్యోతుల రాంబాబు తెలిపారు. జిల్లా పరిధిలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ఎయిడెడ్ కళాశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తనిఖీలు చేపట్టిన అనంతరం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతిభకు ప్రోత్సాహం -- సంక్షేమ పథకాల అమలు?విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ, నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందించడంలోనూ ప్రభుత్వం ముందుందని రాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులనుప్రోత్సహించేందుకు 'షైనింగ్ స్టార్' కార్యక్రమం ద్వారా ఒక్కో విద్యార్థికి ?20,000 చొప్పున మొత్తం ?7.20 లక్షల పారితోషికాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. అర్హులైన నిరుపేద విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం కింద ?13,000 చొప్పున ఆర్థిక సాయం అందజేసినట్లు వివరించారు.?ఉచిత పాఠ్యపుస్తకాలు, 'సంకల్ప' మెటీరియల్ పంపిణీ విద్యార్థులపై రూపాయి కూడా ఆర్థిక భారం పడకుండా నాణ్యమైనవిద్యనందిస్తున్నామని ?ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఎంసెట్ , నీట్ ,పోటీపరీక్షలమెటీరియల్‌ను అందించామన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలకు సులభంగా సిద్ధమయ్యేలా ముఖ్యమైనప్రశ్నలు-జవాబులతో ప్రత్యేకంగా రూపొందించిన 'సంకల్ప మెటీరియల్' ను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గత ఏడాది ఆగస్టు నెలాఖరు నాటికి 3,440 మంది విద్యార్థులు చేరగా, ఈ ఏడాది ఇప్పటివరకే 3,382 మంది అడ్మిషన్లు పొందారు. ఆగస్టు ఆఖరు వరకు గడువు ఉన్నందున, గత ఏడాదితో పోలిస్తే అడ్మిషన్లు 10 శాతం కంటే ఎక్కువ పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ కళాశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు సక్రమంగా పనిచేసేలా చూడటంతో పాటు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' మెజారిటీ కళాశాలల్లో పక్కాగా అమలు జరుగుతోందని, అయితే ఒకటి రెండు కళాశాలల్లో భోజన నాణ్యత లోపించినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. దీనిపై పూర్తి వివరాలతో నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయకూడదని, ఫీజుల నియంత్రణపై శాఖాపరంగా కఠిన పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రైవేట్ లేదా కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోవు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, భోజనం మరియు ప్రత్యేక మెటీరియల్ సౌకర్యాలను ప్రతి పేద విద్యార్థీ సద్వినియోగం చేసుకోవాలి.

# కూటమి ప్రభుత్వం స్కిం వర్కర్ల వేతనాలు పెంచాల్సిందే

### సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి

### శ్రామిక మహిళలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్

### 7 ఏళ్ల నుండి వేతనాలు పెంచకపోతే ఎలా బ్రతకాలని ఆవేదన



కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : అంగన్వాడి, ఆశా, వివోఏ, మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, స్కీం వర్కర్లందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని స్కీం వర్కర్లకు అమలు చేయాలని, యాప్ ల పేరుతో పెంచిన పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద ధర్నా చేసి పిఠాపురం రాజాగారి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ గారికి అందించారు ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబీరాణి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, యానిమేటర్ల సంఘం జిల్లా కోశాధికారి మేరీ మాట్లాడుతూ, గత ఏడేళ్ల నుండి స్కీం వర్కర్లైన అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, యానిమేటర్లకు వేతనాలు పెంచకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఏడేళ్ల కాలంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ కక్ష సాధింపులకు స్కీం వర్కర్లు బలి పశువులుగా మారుతున్నారని, స్కిం వర్కర్లపై తక్షణం రాజకీయ వేధింపులు, అక్రమం తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచేన్ల పేరుతో మధ్యాహ్న భోజన పథక కార్మికులందరిని తొలగించే పనిని మానుకోవలన్నారు. రకరకాల యాపులను అంగన్వాడీ, ఆశాల, వివోఏల చేత సంబంధం లేని పనులన్నీ చేయిస్తున్నారని, తక్షణం పెంచిన పని భారాన్ని తగ్గించాలని కోరారు. స్కీం వర్కర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నా ప్రభుత్వం నుండి కనీస గుర్తింపు ఉండటం లేదని, గౌరవ వేతనం వంటి అందమైన పేర్లతో ప్రభుత్వమే నేరుగా శ్రామిక మహిళల కష్టాన్ని దోచుకోవడం ఆపి, తక్షణం స్కీమ్ వర్కర్లు అందరికీ కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి లాంటి కనీస చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లందరికీ పది లక్షల బీమా వర్తింపచేయాలి, ప్రమోషన్లలో, రెగ్యులర్ ఉద్యోగాల నియామకాల్లో స్కీం వర్కర్ల సర్వీస్ ఆధారంగా వెయిటేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలను పెంచే వరకు స్కీమ్ వర్కర్లలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ ఌ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, కోశాధికారి రామలక్ష్మి, పి.నాగమణి, సునీత, ధనలక్ష్మి, రాజేశ్వరి, మంగదేవి, వీరమణి, వీరవేణి, చామంతి, బుల్లెమ్మ, సుజాత, రత్నం, విజయ, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు రాయుడు నాగలక్ష్మి, కోశాధికారి నొక్కు లలిత, ఎం.ఆశాజ్యోతి, ఎం.లక్ష్మి, కర్రీ వెంకటలక్ష్మి, దుర్గాదేవి, మలకా నాగలక్ష్మి, కాకినాడ నగర కార్యదర్శి భారతీప్రియ, ఏపీ వెలుగు వివోఏ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి గండి మేరీ, ఆనంతలక్ష్మి, సుధ, అమ్మాణి, సత్యవేణి, శ్రీదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మి, ఎం.మేరీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, కోశాధికారి దుంపల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, రిటైరు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి, 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు త్రిమూర్తులు మద్దతు తెలియజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, పలివేలు వీరబాబు, నక్కెళ్ళ శ్రీను, టి రాజా కామేశ్వరి, నాగ బత్తుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డేటింగ్ యాప్‌ల యుగంలో 'హెచ్ఐవీ' ముప్పు

### యువత రక్షణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలిపౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్




కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : భారతదేశ ఆర్థిక, సామాజిక ప్రగతికి వెన్నెముకైన యువశక్తిని కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవీ నివారణపై యుద్ధప్రాతిపదికన కఠినమైన సురక్షిత చర్యలు ముమ్మరం చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. 2000-2015 మధ్య కాలంలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో కొనసాగిన క్షేత్రస్థాయి నిఘా వ్యవస్థ, విస్తృత ప్రచారం, నిరంతర పర్యవేక్షణ ప్రస్తుతం పూర్తిగా లోపించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైరస్ పట్ల ఉన్న భయం, అవగాహన నేటి తరం యువతలో తగ్గడం వల్ల ఈ మహమ్మారి నిశ్శబ్దంగా విస్తరిస్తోందని హెచ్చరించారు. ఆందోళన కలిగిస్తున్న జాతీయ, రాష్ట్ర గణాంకాలుప్రస్తుత నివేదికల ప్రకారం దేశంలో హెచ్ఐవీ వ్యాప్తి రేటు తీవ్రంగా మారుతోందని గణాంకాలతో రమణరాజు వివరించారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షలకు పైగా కేసులతో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉండటం విచారకరం. జాతీయ సగటు వ్యాప్తి రేటు 0.22% ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 0.57%, తెలంగాణలో లి0.45%లిగా నమోదవుతూ ముప్పు తీవ్రతను సూచిస్తోంది.సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల సంస్కృతి పెరిగిన తర్వాత అనామక పరిచయాలు ఎక్కువయ్యాయి. దీనివల్ల వైరస్ సోకిన వారిని గుర్తించడం ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది. ఇటీవల కర్ణాటకలోని విద్యాసంస్థల్లో యువత ఎక్కువగా బాధితులుగా మారడమే దీనికి నిదర్శనం. ఈ భయంకర పరిస్థితుల నుంచి దేశ యువతను రక్షించడానికి ప్రభుత్వం తక్షణమే క్రింది ఆధునిక వ్యూహాలతో రంగంలోకి దిగాలని కోరారు డిజిటల్ వేదికలపై ప్రచారం: యువత ఎక్కువగా సమయం గడిపే ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, టీవీ ఛానళ్లలో హెచ్ఐవీ అవగాహన ప్రకటనలను తప్పనిసరి చేయాలి. అన్ని కళాశాలల్లో స్వచ్ఛంద, అత్యంత గోప్యమైన ఉచిత పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. బడ్జెట్‌లో నిధులు పెంచి, వైరస్ సోకకుండా ముందు జాగ్రత్తగా వేసుకునేౖతీజూ మరియు అత్యవసర సమయాల్లో వాడేౖజూ మాత్రలను ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా పంపిణీ చేయాలి. విద్యాసంస్థల్లో నిష్క్రియంగా మారిన 'రెడ్ రిబ్బన్ క్లబ్‌ల'ను వెంటనే పునరుద్ధరించి విద్యార్థులకు నిపుణులతో లైంగిక ఆరోగ్య కౌన్సెలింగ్ ఇవ్వాలి. సమాజంలో ఉన్న అవమాన భయం కారణంగా పరీక్షలకు రాలేని వారి కోసం ఇంట్లోనే రహస్యంగా పరీక్షించుకునే ఉచిత హెచ్ఐవీ సెల్ఫ్-టెస్టింగ్ కిట్లను ఫార్మసీల ద్వారా అందుబాటులోకి తేవాలి. అత్యవసర సమయంలో 72 గంటల లోపు వాడేౖజూ మందులపై అవగాహన కల్పించేలా ప్రైవేట్ క్లినిక్‌లు, మెడికల్ షాపుల యజమానులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.హెచ్ఐవీ బాధితుల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా, వారి విద్య మరియు ఉపాధి అవకాశాలలో పూర్తి భరోసా కల్పించేలా చట్టాలను మరింత పటిష్టం చేయాలని, అంతర్జాతీయ నిధుల కొరత నెపంతో క్షేత్రస్థాయి ఎన్జీఓల నిర్వహణను నిర్లక్ష్యం చేయవద్దని రమణరాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రెండేళ్ల విజయాలపై కోమరగిరిలో ఇంటింటి ప్రచారం.



ముమ్మిడివరం 31 జి ఎస్ బి వార్త : ముమ్మిడివరం నియోజక వర్గ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గం ఐ. పోలవరం మండలం కొమరగిరి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు చేరవేసే "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి కార్యక్రమం లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకురాలు సుంకర పావని తిరుమల కుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, ఐ. పోలవరం మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, సీనియర్ నాయకులు బుజ్జి కృష్ణ తదితర నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికి ప్రభుత్వ కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# కూటమి ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం

## వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ



ఐ. పోలవరం 31 జి ఎస్ బి వార్త : భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి సభకు జనాన్ని సమీకరించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అభ్యంతరకరం. ప్రజా సంక్షేమాన్ని, విద్యార్థుల భవిష్యత్తును పక్కనపెట్టి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నాను. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సభకు జనాన్ని తరలించేందుకు గాను, విద్యాసంస్థలకు వరుసగా రెండు రోజులు సెలవులు ప్రకటించడం అత్యంత విచారకరం. పాఠశాలలకు సెలవులిచ్చి విద్యావ్యవస్థను స్తంభింపజేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థుల చదువుతో, వారి భవిష్యత్తుతో బేరాలు ఆడుతోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కూటమి ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం దారుణం. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన బస్సులను బలవంతంగా స్వాధీనం చేసుకుని ప్రజలను వైజాగ్ తరలించేందుకు ఉపయోగిస్తున్నారు. వేలాది బస్సులను రోడ్లపైకి తీసుకొచ్చినప్పటికీ, వాటిల్లో ప్రయాణించడానికి ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. ఈ బస్సులు నలుగురైదుగురు తో.. ఖాళీగా వెళ్లడమే ఈ కూటమి ప్రభుత్వ వైఫల్యానికి, ప్రజల్లో వ్యతిరేకతకు స్పష్టమైన నిదర్శనం. పాలనలో పూర్తిగా విఫలమై, ప్రజల మద్దతు కోల్పోయిన ఈ ప్రభుత్వం.. కృత్రిమంగా జనాన్ని సమీకరించుకోవడానికి దారులు వెతుక్కుంటోంది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, పాఠశాలల నిర్వహణను దెబ్బతీస్తూ, విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వ బాధ్యతారాహిత్య వైఖరిని ఎండగడుతున్నాం. తక్షణమే విద్యాసంస్థల విషయంలో ఇటువంటి తుగ్లక్ నిర్ణయాలను మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ డిమాండ్ చేశారు

# మరిడమ్మ ఆలయానికి భారీగా భక్తులు...



పెద్దాపురం, జులై 31, జి ఎస్ బి వార్త : పెద్దాపురం గ్రామదేవత శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆషాడమాస పర్వదినాల సందర్భంగా మూడవ శుక్రవారం కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఏర్పాటుచేసిన క్యూ లైన్లన్నీ భక్తులతో నిండుకొని కిటకిటలాడాయి. భక్తులకు సజావుగా అమ్మవారి దర్శనం జరిగే విధంగా ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, పలు శాఖల అధికారుల సహాయంతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను, మంచినీరు, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు వంటి ఏర్పాటు చేశారు. కాగా భక్తులు ఆసక్తితో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించినజిల్లా ఎస్పీ



కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం అవిశ్రాంతంగా విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కాకినాడ నందు అసిస్టెంట్ ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ హోదాలో పనిచేస్తూ ఎల్ కె అర్జునుడు, ట్రాఫిక్ -1 పోలీస్ స్టేషన్, కాకినాడ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ టి బాబూరావు శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన అధికారుల సేవలను కొనియాడుతూ, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె. వెంకటరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎమ్ వి వి సత్యనారాయణ మూర్తి, సీసీ ఎస్ రాంబాబు, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సత్యమూర్తి, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి మరోసారి గళమెత్తిన మీడియా సంఘాలు



గోకవరం జూలై 31. జి ఎస్ బి వార్త : ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా పేరొందిన జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికితీసుకెళ్తుంటారు. అయితే, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే వారే తమ ప్రాథమిక హక్కులు, సంక్షేమం, ఉ ద్యోగ భద్రత వంటి అంశాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం మరోసారివెలుగులోకివచ్చింది.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీబీజేఏ ఆధ్వర్యంలో గోకవరం మండల తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేయడం ఈ సమస్యల తీవ్రతను ప్రతిబింబిస్తోంది. ప్రభుత్వానికి ఈ వినతిని చేరవేసి తగిన చర్యలు తీసుకోవాలనివారుకోరారు.వినతిపత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, ఉద్యోగ భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు, పెన్షన్ పథకం అమలు, బీమా సౌకర్యాల విస్తరణ, ఏసీ బస్సుల్లో రాయితీ ప్రయాణం, జర్నలిస్టు అవార్డులుహూ వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే, నిలిచిపోయిన "ఆంధ్రప్రదేశ్" ప్రభుత్వ మాసపత్రికను తిరిగి ప్రారంభించాలని కూడా కోరడం విశేషం.ఇటీవలి కాలంలో డిజిటల్ మీడియా విస్తరణ, మారుతున్న మీడియా పరిస్థితుల నేపథ్యంలో జర్నలిస్టుల పని భారం పెరుగుతున్నప్పటికీ, సంక్షేమ పరంగా తగిన రక్షణ లేకపోవడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో కూడా జర్నలిస్టుల కోసం సమగ్ర సంక్షేమ విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టుల సంక్షేమం కేవలం ఒక వర్గం సమస్య మాత్రమే కాదు, సమాజ ప్రయోజనాలకు సంబంధించిన అంశమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ఈ వినతిపై సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని మీడియా సంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీబీజేఏ జిల్లా ఉపాధ్యక్షుడు కరాసు శివరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జాజుల సత్తిబాబు, జిల్లా జాయింట్ సెక్రటరీ నక్కా రామరాజు, రిపోర్టర్లు షేక్ అబ్దుల్లా, జయరాజు, రామకృష్ణ, బత్తిన రాజు, వై.వి.ఎస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపాలెం ప్రాజెక్టును సూరంపాలెం ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని మంత్రికి వినతి



జగ్గంపేట జూలై 31 జి ఎస్ బి వార్త : సూరంపాలెం ప్రాజెక్ట్ రైతాంగానికి సమృద్ధిగా నీరు అందాలంటే భూపతిపాలెం ప్రాజెక్టును సూరంపాలెం ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉ ంగరాల రాము, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు వినతిపత్రం అందించారు. వర్షాభావ పరిస్థితుల వలన సూరంపాలెం ప్రాజెక్టు వెలవెలబోతుందని, ప్రాజెక్ట్ నీటి నిల్వ మార్గాలను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్వేషించడం జరిగిందన్నారు. భూపతిపాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు నీరు వచ్చే కాలుమార్గాలను ఆధునికరిస్తే నీరు గలగల పారుతుందని వారు తెలిపారు. ఏజెన్సీ రంపచోడవరం నియోజకవర్గం లోని కాలువ మార్గాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా వెళ్లి పరిశీలించాలని, సూరంపాలెం ప్రాజెక్ట్ ఆయకట్టుకు నీరు వచ్చే విధంగా కాలువలను ఆధునికరణ చేయడానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు. వారితో పాటుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు, గోకవరం టిడిపి మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వాలీబాల్ కిట్లుకు కంబాల రూ.20 వేలు ఆర్థిక సహాయం



గోకవరం జూలై 31 జి ఎస్ బి వార్త : కోరుకొండ మండలం రాఘవపురం గ్రామంలో విద్యార్థులు, యువత క్రీడారంగంలో మరింత ముందుకు సాగేందుకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. గురువారం రాత్రి రాఘవపురం గ్రామంలో నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావుని గ్రామ యువత, విద్యార్థులు కలిసి, వాలీబాల్ కిట్లు కొనుగోలు చేసుకుని, క్రీడలను అభివృద్ధి చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. యువత అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఆయన అక్కడికక్కడే రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, ఆన్లైన్ ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత క్రీడల వైపు అడుగులు వేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల యువత తమ ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అలాంటి ప్రతిభావంతులైన యువతకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కంబాల శ్రీనివాసరావు సహాయానికి గ్రామ యువత, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడలను ప్రోత్సహిస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



సామర్లకోట, జులై 31, జి ఎస్ బి వార్త : సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో గృహ నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి లావుల నూకరాజు (24) అనే యువకుడు శుక్రవారం మృతి చెందాడు. పొట్ట కూటి కోసం తాపీ పనికి వెళ్తే, ఈ పరిస్థితి ఏర్పడిందని నూకరాజు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉండూరులో ప్రమాదం జరిగిన వెంటనే బాధిత యువకుడిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మార్చురీకి తరలించారు. సామర్లకోట ఎస్ఐ రాజా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రి వద్ద బాధితులు తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపిస్తున్న తీరు పలువురిని కలచివేసింది.

# వరలక్ష్మీ వ్రత పూజలకు భారీ ఏర్పాట్లు...

సామర్లకోట, జులై 31, జి ఎస్ బి వార్త : సామర్లకోట బడేలమ్మ చెరువు వద్దగల శ్రీ నవదుర్గ సహిత దుర్గా మల్లేశ్వర ఆలయంలో శ్రావణ మాస వరలక్ష్మి వ్రత పూజలకు భారీ ఏర్పాట్లు చేపడుతున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ శ్రావణ మాస సందర్భంగా ఆగస్టు 21వ తేదీన శుక్రవారం రోజున ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతం రోజున అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు 316 చీరలను భక్తులకు డ్రా పద్ధతుల ఎంపిక చేసి అందించనున్నట్టు చెప్పారు. అలాగే అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కలు వాయినాలుగా పొందేందుకు ముత్తైదువులకు ఆలయంలో ప్రత్యేక కార్డులు అందిస్తున్నట్టు ఆమె చెప్పారు. ఆలయ పనివేళాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ముత్తయిదువలు ఆలయానికి వచ్చి ఈ కార్డులను పొందవచ్చునన్నారు. ఒకే కుటుంబంలో ఎంత మంది అయినా స్వయంగా వచ్చి ఈ కార్డులు పొందవచ్చును అన్నారు. వరలక్ష్మి వ్రతం రోజున జరిగే పూజల అనంతరం కార్డులు పొందిన ముత్తయిదువులందరికి ఘనమైన విందు భోజనంతోపాటు అమ్మవారి వాయినాలు, డ్రాప్ అద్దెదను ఎంపిక చేసిన వారికి ప్రత్యేక చీరలు అందించనున్నట్టు చెప్పారు. భారీ సంఖ్యలో తరలివచ్చే ముత్తయిదువులకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ వద్ద చేపడుతున్నట్టు ఆమె చెబుతా ఈ పూజల్లో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కనక విజయలక్ష్మి తెలిపారు.



# రెండోరోజు జలవనరుల మంత్రి పర్యటన...

## చంద్రమాంపల్లి వంతెన మరమ్మతులకు సానుకూల స్పందన

పెద్దాపురం, జులై 31, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలసి ఏలేరు రిజర్వాయర్ కాలువలను తనిఖీ చేసారు. పెద్దాపురం మండలం దివిలి వద్దగల ఏలేరు కాలువను మంత్రి పరిశీలించిన సందర్భంగా దివిలి - చంద్రమాంపల్లి వంతెన కు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు మంత్రిని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే సాగు జలాల సరఫరాపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఈ ఎన్సి నరసింహ మూర్తి, ఇరిగేషన్ అడ్వైజర్ ఎం వెంకటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఆర్డిఓ ఎస్ మల్లి బాబు, పిడి శివ ప్రసాద్, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కోటా నానిబాబు, సిఈ చిన్నబాబు, ఈఈ రామకృష్ణ, శేషగిరి, డిఈ ఆనంద్, జిల్లా తెదేపా ఉ పాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ఆగస్టు 5న "చీర - సారె" సమర్పణ...

పెద్దాపురం, జులై 31, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉ న్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఈనెల 5వ తేదీన పెద్దాపురం ఇలవేల్పు అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారికి "చీర - సారె" సమర్పిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె జగదీశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన తెలుపుతూ ఆషాడ మాసం మరిడమ్మ అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన మాసం కావడంతో ఆషాడ మాస బహుళ సప్తమి రోజు అయిన ఈనెల 5వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి "చీర - సారె"ను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి సమర్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆలయ అధికారి జగదీశ్వరరావు కోరారు.



## పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ

- సాగిరాజు సూరిబాబు రాజు



ఐ. పోలవరం జులై 31, జి ఎస్ బి వార్త : ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పిజియర్ ఎస్) కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు శ్రీమతి సుంకర పావని , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , ఐ. పోలవరం మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వినతులు, సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఆర్డీవోకు వినతి



పెద్దాపురం, జులై 31, జి ఎస్ బి వార్త : జర్నలిస్టుల సమస్యలు, పూర్వపు హామీలు అమలును కోరుతూ పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఏపీ డబ్లయు జె ఎఫ్ పెద్దాపురం నియోజక వర్గ సంఘం ఆద్యక్షులు శంకుర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు వారి ఇళ్ళ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని, జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, మాస పత్రికల ప్రచురణను పునరుద్ధరించాలని, మీడియా అకాడమిక్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలని, కార్మిక భీమా సదుపాయాలు కల్పించాలని, జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలనే డిమాండ్లపై ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. తక్షణం ఈ డిమాండ్లపై ప్రభుత్వం దిగివచ్చి జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అకౌంట్స్ అధికారి భాను కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బొడ్డు రామారావు, జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి కె సురేంద్రబాబు, జిల్లా నాయకులు అలమండ రంగనాథ స్వామి, అలమండ ప్రసాద్, మంచెం సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి వైఆర్ఎల్ విద్యార్థుల సహాయం



సామర్లకోట, జులై 31, జి ఎస్ బి వార్త : కాకినాడ నగరం ఇంద్రపాలెంలో నివసిస్తున్న దుర్గా ఈశ్వర్ కోసూరు, హెమిమా దంపతుల కుమారుడు మోసస్ రాయల్ కోసూరు మూడున్నర సంవత్సరాల బాలుడు స్మాల్ ఎస్ ఎం ఏ టైప్ -2 అనే వ్యాధితో బాధపడుతుండగా అతని వైద్య ఖర్చులకు గానూ సామర్లకోట వై ఆర్ ఎల్ కళాశాల విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. బాలుడు ఆ వ్యాధి నుండి కొలుకొవాడానికి "జెన్ థెరపీ" ఇంజక్షను చెయవలసిన అవసరం ఉందని ఆ ఇంజక్షన్ ధర రూ. 1 కోటి యాభై లక్షల రుపాయలు అవుతున్నందున వైఆర్ఎల్ విద్యాసంస్థల విద్యార్థులువారి విరాళంగా రూ. 26,280 నగదు రుపాంలో సేకరించి ఆ బాలుడు తల్లిదండ్రులకు శుక్రవారం అందజేశారు. ఈ వ్యాధి నుండి అ బాలుడు త్వరగా కోలుకొవాలని విద్యార్థులు, కళాశాల యజమాన్యం, సిబ్బంది ఈ సందర్భంగా అకాంక్షించారు.

## ఒంటిమామిడి కూడలి వద్ద రూ.12 లక్షలతో 300 మీటర్ల మేర మురుగు కాలువ పునరుద్ధరణ



కాకినాడ, జూలై 31:(జిఎస్ బి వార్త) : కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గాంధీనగర్ ఒంటిమామిడి కూడలి నుంచి గాంధీనగర్ రైతు బజార్ వరకు మురుగు కాలువ పునరుద్ధరణ పనులను శుక్రవారం ప్రారంభించారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, 41వ వార్డు కూటమి ఇన్‌చార్జ్ జొన్నాడ వెంకటరమణ, మైలపల్లి విద్యాసాగర్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కవికొండల భీమశేఖర్, వాసిరెడ్డి సత్యకుమార్, గోడి సత్యవతి తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాకాలంలో గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సమస్య తీవ్రంగా ఉండటంతో కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చొరవతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ రూ.12 లక్షల వ్యయంతో సుమారు 300 మీటర్ల మేర కాలువను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. కృష్ణజీవ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ నల్ల శశి అనిల్ కుమార్‌తో పాటు కే. రామ్, కెవిఎల్ నరసింహారావు, పి,దుర్గాప్రసాద్, చిందాన సూరిబాబు, జి. అంజిబాబు, పల్ల శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, మోటూరి మధుసూదన్ రావు, కే. వెంకటేశ్వరరావు, పి. వరప్రసాద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు లో నాలుగు వారాల్లో నమోదైన 375 అర్జీల శాశ్వత పరిష్కారం

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



పిఠాపురం,జూలై 31:(జిఎస్ బి వార్త) : నాలుగు వారాలుగా పిఠాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం అందిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం ఇచ్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో వరుసగా నాలుగో వారం 'ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాడా చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పాడా ఏపీడీ వసంత మాధవి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి. వాసుదేవ రావు ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. 375 అర్జీలకు తక్షణ పరిష్కారానికి చర్యలు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నాలుగో వారం పిఠాపురం నియోజకవర్గంలో ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. పిఠాపురంలో నాలుగు వారాలుగా నిర్వహించిన ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 375 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ అర్జీలు అన్నింటినీ పగడ్బందీగా,పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 75 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా మున్సిపాలిటీకిసంబంధించి,భూవివాదాలు,రీసర్వేలో గతంలో జరిగిన సమస్యల గురించి ఎక్కువగా వచ్చాయన్నారు. వీటిని అన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా వారి సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాబోయే నెలలో వేరే నియోజకవర్గంలో ఈ కార్యక్రమంకొనసాగుతుందని, పిఠాపురంలో వచ్చిన ఈ 375 అర్జీలను ఎప్పటి కప్పుడు రివ్యూ చేస్తూ త్వరతిగతినపరిష్కరిస్తామని పేర్కొన్నారు.

అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు - మెరుగైన సేవలందించేలా ఆదేశాలు జారీ:

పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. గత మూడు వారాలుగా నమోదైన అర్జీలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌ.ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించడంజరిగిందన్నారు. పీజీఆర్ఎస్‌తో పాటు స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐస్) మీద కూడా ప్రతి ఒక్క శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. దానితో పాటు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ప్రజా అభిప్రాయ సేకరణ ద్వారా తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌ని ప్రతి ఒక్క సిబ్బంది సీరియస్‌గా తీసుకొని, ప్రజల మధ్యలో ప్రభుత్వం అందించే సేవల్లో పూర్తి సంతృప్తి వచ్చే విధంగా వారి పనితీరు ఉండాలని స్పష్టమైన వివరణ ఇచ్చారు. గత నెల కన్నా రాబోయే నెలలో ఇంకా మెరుగైన సేవలు అందించేలా - పెన్షన్లు గాని, అన్నా క్యాంటీన్ గాని, గ్రామ, నగర ప్రాంత పరిశుభ్రత గాని, దీపం సమస్యలు గాని, రైస్ కార్డ్స్ సరఫరా వంటి అంశాలన్నింటి లోనూ సమర్థవంతంగా పని చేయవలసిందిగా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం తహాశీల్దార్ గోపాల కృష్ణ,గొల్లప్రోలు కమిషనర్ దివిజా సంపతి, పిఠాపురం నియోజక వర్గంలోని తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, నియోజక వర్గ, డివిజన్,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు: పిల్లి రామారావు



కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంప్లాయిస్, పెన్షనర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇంజనీర్ పిల్లి రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. నగదు రహిత వైద్యం వెంటనే అమలు చేయాలి విశ్రాంత ఉద్యోగులు వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిల్లి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ వైద్య సంస్థల్లో పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలుకు నోచుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.?కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నిర్వహణలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణ, ఫలితాలపై అభ్యర్థులు అనేక అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఉద్యోగులు, నిరుద్యోగులు, పెన్షనర్ల ఆవేదనను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హామీల అమలులో వెనుకబడిన కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని పిల్లి రామారావు అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగ, నిరుద్యోగ వర్గాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఈ ప్రజా అసంతృప్తికి 2029 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## 1,350 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసిన కంబాల శ్రీనివాసరావు...



కోరుకొండ జూలై 31 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం రాఘవపురం, బొల్లెద్దుపాలెం గ్రామాలలో గురువారం రాత్రి కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు తొలిత ఆయా గ్రామాల మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలో నుంచి కులమతాలకు అతీతంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం, పట్టు చీరలు పంపిణీ, బంగారు వరలక్ష్మి కానుక పేరుతో వరలక్ష్మి రూపులు పంపిణీ వంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని, తెలిపారు. కొంతమంది స్వార్థపరులు ప్రజలను కుల,మతాలుగా విడదీస్తుంటే, తాను కులాలు, మతాలను కలుపుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన భారతదేశం విశ్వ గురువు అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మన దేశ మహిళలు కట్టుకునే తాళి, నుదిటా పెట్టుకునే బొట్టు, కాళ్లకు చుట్లు, వంటివి ఆరోగ్య సూత్రాలని అన్నారు. మతం అనేది జీవన విధానమని, మన భారతీయులను కులమతాలుగా విడదీసి, మన దేశాన్ని ఆక్రమించుకోవడానికి విదేశీయులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్ని మతాలు ఒకటే అనే భావనతో, మనమందరం అన్నతమ్ముల్లాగా కలిసి జీవించాలని కోరారు. అనంతరం రాఘవపురం గ్రామంలో 550 మంది మహిళలకు, బొల్లెద్దుపాలెం గ్రామంలో 800 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు తీరు మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్తాం

రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : వైసిపి నాయకులు రాష్ట్రంలో వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఇటువంటి నాయకులా గతంలో మనల్ని పాలించింది అన్నట్టుగా ఉందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వ్యాఖ్యానించారు. నేర చరిత్ర కలిగిన నాయకుడి అడుగుజాడల్లో నేరాలకు పాల్పడే తత్వంతో వైసిపి నాయకులు నడుస్తున్నారని,నిన్న ఒక మహిళ ఎస్సై పట్ల వైసిపి నాయకులు అనుసరించిన విధానమే వారి నేర ప్రవృత్తికి నిదర్శనమని అన్నారు. వైసీపీ వారిని సిస్టం ప్రకారం శిక్షించడం, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం కొంచెం ఆలస్యం కావచ్చు కాని సరైన సమయంలో తగిన విధంగా తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.

## దేశంలో ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించడమే కేంద్రం లక్ష్యం

ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం



కాకినాడ, జూలై 31(జిఎస్ బి వార్త): దేశవ్యాప్తంగా వైద్య, మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ తెలిపారు. దేశంలో వైద్య సేవలు విస్తరణ, పిఎంఎస్ఎస్ వై పథకం ద్వారా రాష్ట్రాలకు అందిస్తున్న సేవలు,నిధుల వివరాలపై కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్షా యోజన (గ్రామీణ్) ద్వారా దేశంలో ప్రాంతీయ అసమానతలను తగ్గిస్తూ మెరుగైన వైద్య సేవలను విస్తరించడం, వైద్య విద్యను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 22 ఎయిమ్స్ (గా××మీా) సంస్థలు మరియు 75 ప్రభుత్వ వైద్య కళాశాలలు/వైద్య సంస్థల అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టులు ఆమోదం పొందాయని మంత్రి వివరించారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లు, అదనపు పడకలు, ఆధునిక డయాగ్నస్టిక్ కేంద్రాలు, క్రిటికల్ కేర్ యూనిట్లు, అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దీంతో పాటు పీఎంఎస్ఎస్‌వై అమలుకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని 2026--27 ఆర్థిక సంవత్సరానికి 11,307 కోట్లు కేటాయించినట్లు తెలిపారు దేశవ్యాప్తంగా ఆమోదించిన ఎయిమ్స్, ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, వాటి పురోగతిని కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తూ వేగవంతం చేస్తోందని మంత్రి తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే కార్యక్రమాల అమలుపై తాను పార్లమెంట్‌లో నిరంతరం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## మూవీ రివ్యూ : శ్రీనివాస మంగాపురం




'శ్రీనివాస మంగాపురం' మూవీ రివ్యూ నటీనటులు: ఘట్టమనేని జైకృష్ణ– రాషా తడాని– మోహన్ బాబు– కిక్ శ్యామ్– వాసుకి– అజయ్– మహేంద్రన్– శ్రీతేజ్– నరేష్– బ్రహ్మాజీ తదితరులు సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్ ఛాయాగ్రహణం: జయకృష్ణ గుమ్మడి నిర్మాత: పి.కిరణ్ రచన–దర్శకత్వం: అజయ్ భూపతి తెలుగు సినీ రంగంలోకి మరో వారసుడు అడుగుపెట్టాడు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు.. రమేష్ బాబు తనయుడైన ఆ కుర్రాడే జైకృష్ణ ఘట్టమనేని. 'ఆర్ఎక్స్'.. 'మంగళవారం' చిత్రాలతో మెప్పించిన యువ దర్శకుడు అజయ్ భూపతి.. జైకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ రూపొందించిన చిత్రం.. శ్రీనివాస మంగాపురం. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా జైకృష్ణకు కోరుకున్న విజయాన్నిచ్చేలా ఉందా? తెలుసుకుందాం పదండి.

కథ: శ్రీను (జైకృష్ణ) కొత్తగా తిరుపతిలో అడుగు పెట్టిన కుర్రాడు. అతను సిటీలో ఉన్న చాలా పెద్ద వ్యక్తుల్లో ఒకడైన పెద్దిరెడ్డి (కిక్ శ్యామ్) కూతురైన మంగ (రషా తడాని)ను తొలి చూపులోనే ప్రేమిస్తాడు. అదే పనిగా తన వెంట పడుతున్న శ్రీనును మంగ మొదట పట్టించుకోదు. తర్వాత అతను చేసిన ఒక సాయం వల్ల ఫ్రెండుగా అంగీకరిస్తుంది. తర్వాత మంగకు శ్రీను ప్రపోజ్ చేయగా.. ఆమె తిరస్కరిస్తుంది. తనకు ఆల్రెడీ పెళ్లి ఫిక్స్ అవడంతో.. ఆ వివాహమే చేసుకోవాలనుకుంటుంది. కానీ శ్రీను.. పట్టువదలడు. అసలు అతను తిరుపతికి వచ్చిందే మంగకోసమని తెలుస్తుంది. ఇంతకీ శ్రీను ఎవరు.. తన కథేంటి.. మంగతో తనకున్న కనెక్షన్ ఏంటి.. అతను కోరుకున్నట్లుగా మంగను దక్కించుకున్నాడా అన్నది మిగతా కథ.

కథనం–విశ్లేషణ: చాలామంది దర్శకులు మొదట్లో బలమైన ముద్ర వేసి.. ఒక దశ దాటాక గాడి తప్పుతుంటారు. ఆ గాడి తప్పడానికి ముందు వరకు హిట్టు సినిమా తీసినా, ఫ్లాప్ తీసినా.. ఒక ముద్ర ఉంటుంది. ఐతే 'ఆర్ఎక్స్ 100'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన అజయ్ భూపతి మాత్రం రెండో సినిమా 'మహాసముద్రం'లో తన మార్కును కనీస స్థాయిలో కూడా చూపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. దీంతో అతను వన్ ఫిల్మ్ వండర్ అనుకున్నారంతా. కానీ మూడో చిత్రం 'మంగళవారం' చూశాక అజయ్ భూపతి మామూలోడు కాదనిపించింది. ఘట్టమనేని కుటుంబం నుంచి వస్తున్న కొత్త వారసుడు జైకృష్ణను ఇలాంటి దర్శకుడి చేతిలో పెట్టారంటే తన అరంగేట్రం అదిరిపోతుందని అనుకున్నారంతా. కానీ ఈ కలయికలో వచ్చిన 'శ్రీనివాస మంగాపురం' ప్రోమోలు చూస్తే ఏ ప్రత్యేకతా కనిపించలేదు. ఐతే అజయ్ నేరుగా వెండితెర మీదే మెరుపులు మెరిపిస్తాడేమో అని ఆశిస్తే.. 'మహాసముద్రం' తరహాలోనే ఏమాత్రం తన మార్కు లేని సినిమాను అందించాడీ దర్శకుడు. కొత్త హీరో చూపించిన స్పార్కును అజయ్ భూపతి చూపించకపోవడంతో 'శ్రీనివాస మంగాపురం' సాధారణ చిత్రంగా మిగిలిపోయింది. మహేష్ బాబు 'శ్రీనివాస మంగాపురం' చూసి ఆరు లవ్ ఎమోజీలు పంపాడంటూ గర్వంగా చెప్పుకున్నాడు అజయ్ భూపతి. నిజంగా ఈ సినిమా మహేష్ బాబుకు నచ్చి ఉంటే ఆయన టేస్టును సందేహించాల్సి ఉంటుంది. విడుదలకు సిద్ధమైన సినిమా విషయంలో ఏమీ చేయలేక మొహమాటంతోనే మహేష్ ఆ ప్రేమను చూపించి ఉండాలి. ఎందుకంటే రెండున్నర గంటల నిడివి ఉన్న ఈ సినిమాలో ఎక్కడా రవ్వంత కొత్తదనం లేదు. ఏమాత్రం ఎమోషన్ వర్కవుట్ కాలేదు. భలే ఉందే అనిపించిన సన్నివేశం ఇందులో ఒక్కటీ లేదు. ఏ పాత్రా ఆకట్టుకోలేదు. అసలు క్యారెక్టర్ రోల్స్ చేయడమే మానేసిన మోహన్ బాబు లేక లేక ఈ సినిమా చేశాడంటే.. ఆయన చేసిన వెంకటప్ప నాయుడు క్యారెక్టర్లో అయినా ఏదైనా విశేషం ఉంటుందేమో అని ఆశిస్తే.. అదీ తీవ్రంగా నిరాశపరుస్తుంది. విపరీతమైన బిల్డప్ తో మోహన్ బాబును పరిచయం చేసిన తొలి సన్నివేశమే తేలిపోయాక ఈ సినిమాలో ఏదీ వర్కవుట్ అయ్యేలా లేదని అర్థమైపోతుంది. ఇక జైకృష్ణ–రాషా తడానిల కెమిస్ట్రీ కూడా పండకపోవడం.. వారి మధ్య ప్రేమకథ టెంప్లేట్ లవ్ స్టోరీలనే తలపించడంతో 'శ్రీనివాస మంగాపురం' ఎక్కడా నెక్స్ట్ గేర్లోకి వెళ్లలేకపోయింది. ఇటు ప్రేమకథా పండక.. అటు యాక్షన్ ఘట్టాలూ ఇంపాక్ట్ వేయక ఈ సినిమా ప్రేక్షకులను నీరసించిపోయేలా చేస్తుంది. 'శ్రీనివాస మంగాపురం' స్టోరీ లైన్ కొత్తది కాదు కానీ.. కొంచెం ఆసక్తి రేకెత్తించేదే. 'హాయ్ నాన్న'ను గుర్తుకు చేసే మూల కథకు సరైన స్క్రీన్ ప్లే తోడై ఉంటే ఇంట్రెస్టింగ్ గా ఉండేదే. ఆర్ఎక్స్ 100.. మంగళవారం చిత్రాల్లో కథనం.. టేకింగ్ పరంగా మెరుపులు మెరిపించిన అజయ్ భూపతి.. ఇక్కడా ఆ స్టైల్లో కథను చెప్పే ప్రయత్నం చేసి ఉంటే.. 'శ్రీనివాస మంగాపురం' స్పెషల్ ఫిలిమే అయ్యుండేది. కానీ అతను చాలా మామూలుగా సినిమాను నడిపించేశాడు. ఆరంభ సన్నివేశాలతోనే రొటీన్ ఫీల్ తీసుకొచ్చే ఈ సినిమా.. ఏదో ఒక దశలో పుంజుకుంటుందని ఆశిస్తాం. సగం సినిమా వరకు కథలో ఏ కదలికా లేక.. రొటీన్ పాటలు–ఫైట్లతో విసుగు పుడుతుంది. అప్పటిదాకా కథ పెద్దగా రివీల్ కాకపోవడం.. మోహన్ బాబు కూడా రంగప్రవేశం చేయకపోవడంతో ద్వితీయార్ధం మీద ఆశలు కలుగుతాయి. కానీ మోహన్ బాబు పాత్ర వచ్చాక కూడా పెద్దగా కదలిక లేకపోవడం.. ఫ్లాష్ బ్యాక్ కూడా రొటీన్ గా సాగిపోవడంతో సినిమా గ్రాఫ్ పెరగదు. హీరో హీరోయిన్లు భారమైన డైలాగులు చెబుతుంటారు కానీ.. ఆ పాత్రలతో కనెక్ట్ కానపుడు వారి ప్రేమను ఎలా ఫీలవుతాం? ముఖ్యంగా హీరోయిన్ పాత్ర– అందులో నటించిన ఆర్టిస్టుతో కనెక్ట్ కాకపోతే ప్రేమకథ పండడం చాలా కష్టం. 'శ్రీనివాస మంగాపురం'లో సరిగ్గా అదే జరిగింది. జైకృష్ణ తన పెర్ఫామెన్సుతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించినా.. దర్శకుడు అజయ్ భూపతి మాత్రం కథాకథనాలతో అతడికి ఇవ్వాల్సిన పుష్ ఇవ్వలేకపోయాడు. జైకృష్ణ పెర్ఫామెన్స్.. కొన్ని మాస్–యాక్షన్ సీన్లు.. సంగీతం.. నిర్మాణ విలువలను మినహాయిస్తే 'శ్రీనివాస మంగాపురం'లో విశేషాలేమీ లేవు. నటీనటులు: జైకృష్ణలో స్టార్ అవ్వగల లక్షణాలున్నాయి. కుర్రాడు ఒడ్డూ పొడవూ బాగున్నాడు. పెర్ఫామెన్స్ కూడా డీసెంటుగా సాగింది. నేరుగా స్టార్ అయిపోవాలని చూడకుండా.. బిల్డప్పుల్లేని సింపుల్ కుర్రాడి పాత్రలో ఒదిగిపోయే ప్రయత్నం చేశాడు. హీరోయిజం చూపించే సన్నివేశాల్లో రాణించాడు. ఎమోషనల్ సీన్లలో నటన ఓకే. హీరోయిన్ రాషా తడాని మాత్రం సినిమాకు మైనస్ అయింది. తెలుగింటి అమ్మాయి అనిపించేలా లేకపోవడం వల్ల తన పాత్ర పండలేదు. లుక్స్ పరంగా రాషా చాలా యావరేజ్ అనిపిస్తుంది. తన నటన కూడా గొప్పగా ఏమీ లేదు. జయకృష్ణతో ఆమెకు జోడీ కుదరలేదు. మోహన్ బాబు నటన బాలేదు అనడానికి లేదు కానీ.. ఆయన్ని దర్శకుడు ఉపయోగించుకోలేకపోయాడు. గెటప్ బాగున్నా.. పాత్రలో బలం లేకపోవడంతో మోహన్ బాబు సినిమాకు బలం కాలేకపోయారు. వాసుకి కీలక పాత్రలో రాణించింది. నరేష్ పాత్ర మొదట్లో గమ్మత్తుగా అనిపిస్తుంది కానీ.. తర్వాత దాన్ని తేల్చి పడేశారు. కిక్ శ్యామ్.. అజయ్.. వడ్లమాని శ్రీనివాస్.. బ్రహ్మాజీ.. వీళ్లెవ్వరూ ప్రత్యేకతను చాటుకోలేకపోయారు. సాంకేతిక వర్గం: కొత్త హీరో సినిమాను మంచి క్వాలిటీతో తీశారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. జి.వి.ప్రకాష్ కుమార్ పాటలు.. బీజీఎం బాగున్నాయి. అతను సినిమా కోసం మంచి ఎఫర్ట్ పెట్టాడు. జయకృష్ణ గుమ్మడి ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. విజువల్స్ ఆద్యంతం బాగున్నాయి. కానీ అన్ని వనరులూ బాగానే సమకూరినా.. రైటర్ కమ్ డైరెక్టర్ అజయ్ భూపతి మాత్రం ఉపయోగించుకోలేకపోయాడు. భిన్నంగా ఏదో ప్రయత్నిస్తాడు.. సర్ప్రైజ్ చేస్తాడు అని తన మీద అంచనాలు పెట్టుకునే ప్రేక్షకులను అతను తీవ్ర నిరాశకు గురి చేశాడు. కొత్త హీరోతో తన స్టయిల్లో ట్రెండీ సినిమా తీస్తాడని ఆశిస్తే.. తనకున్న ఇమేజ్ కు భిన్నంగా అతను రొటీన్ సినిమా తీశాడు. స్క్రిప్టులో కానీ.. టేకింగ్ లో కానీ అతను ఎక్కడా తన ప్రత్యేకతను చాటుకోలేకపోయాడు.




## వారణాసి తర్వాత ఆగుతారా? ఆలోచిస్తారా?




రాజమౌళి ప్రతి ప్రాజెక్టుతోనూ తన పరిధిని పెంచుకుంటూ పోతున్న విషయం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి బాక్సాఫీస్ విజయాలు సాధిస్తున్నా ఆయన ఎంచుకునే కథల స్కేల్ మాత్రం ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది. మగధీర సమయం నుంచి మొదలైన ఈ గ్రాండియర్ ప్రయాణం బాహుబలి, ఆర్ఆర్ఆర్ దాటుకుని ఇప్పుడు వారణాసి వరకు చేరుకుంది. ఇండియన్ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ ఊహించని బడ్జెట్, టెక్నికల్ వాల్యూస్ తో ఈ గ్లోబల్ ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. అయితే ఈ భారీ చిత్రం తర్వాత జక్కన్న ఎలాంటి అడుగులు వేయబోతున్నారనేది ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. గతంలో మగధీర లాంటి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన సక్సెస్ తర్వాత రాజమౌళి ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. తనపై పెరిగిపోయిన భారీ అంచనాలను బ్యాలెన్స్ చేయడానికి, రూట్ మార్చి మర్యాద రామన్న లాంటి చిన్న బడ్జెట్ కాన్సెప్ట్ సినిమా చేశారు. కేవలం స్టార్ పవర్, భారీ గ్రాఫిక్స్ పైనే కాకుండా కథలోని డ్రామాతోనూ ప్రేక్షకులను మెప్పించగలనని ఆ రోజుల్లో నిరూపించారు. ఆ స్ట్రాటజీ అప్పట్లో బాగా వర్కౌట్ అయింది. కానీ బాహుబలి రెండు భాగాలు, ఆ తర్వాత వచ్చిన ఆర్ఆర్ఆర్ తో ఆయన మార్కెట్ స్పాన్ పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం షూటింగ్ ముగింపు దశలో ఉన్న వారణాసి ప్రాజెక్ట్ బడ్జెట్ గత సినిమాల కంటే కొన్ని రెట్లు ఎక్కువ. ఏకంగా వేల కోట్ల వ్యాపార అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయి టెక్నాలజీని, ప్రొడక్షన్ వాల్యూస్ ను ఇండియన్ స్క్రీన్ పైకి తీసుకువస్తోంది. గ్లోబల్ లోకేషన్లు, గ్రాండ్ విఎఫ్ఎక్స్ వర్క్ తో ఈ సినిమా ఉండనుంది. ఒకరకంగా చెప్పాలంటే ఇండియన్ సినిమా బిజినెస్ పొటెన్షియల్ ను మరో రేంజ్ కు తీసుకెళ్లే బాధ్యతను ఈ చిత్రం మోస్తోంది. ఈ స్థాయి విజువల్ వండర్ పూర్తయిన తర్వాత రాజమౌళి తర్వాతి సినిమా ఏంటనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతోంది. వేల కోట్ల బడ్జెట్ తో సాగిన ఈ జర్నీ తర్వాత మళ్లీ అంతకుమించిన భారీ కంటెంట్ తోనే ముందుకు వెళ్తారా లేక గతంలో లాగా కాస్త విరామం తీసుకుని చిన్న కాన్సెప్ట్ వైపు చూస్తారా అనేది అసలు డౌట్. అయితే ఒకసారి పాన్ వరల్డ్ ఇమేజ్ వచ్చాక, గ్లోబల్ మార్కెట్ అంచనాలను తట్టుకోవడానికి మళ్లీ బిగ్ స్కేల్ మూవీస్ చేయక తప్పదనే అభిప్రాయం కూడా ఉంది. వారణాసి థియేటర్లలో సాధించే ఫలితం, బాక్సాఫీస్ వసూళ్ల రేంజ్ కూడా రాజమౌళి తర్వాతి నిర్ణయాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ సినిమా అంతర్జాతీయంగా ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది, పెట్టిన భారీ పెట్టుబడికి ఏ స్థాయిలో లాభాలు వస్తాయి అనే లెక్కలపై అందరి ఫోకస్ ఉంది. ఆ ఫలితాన్ని బేరీజు వేసుకున్న తర్వాతే జక్కన్న తన తర్వాతి ప్రాజెక్ట్ స్కేల్ ని డిజైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. అంచనాల ప్రెజర్ ను తట్టుకోవడానికి ఆయన మళ్లీ కొత్త వ్యూహంతో ముందుకు రావచ్చు. భారీ బడ్జెట్లు, మైండ్ బ్లాకింగ్ విజువల్స్ మాత్రమే కాదు, కంటెంట్ లోని ఎమోషన్ తన అసలైన బలమని రాజమౌళికి బాగా తెలుసు. అందుకే వారణాసి తర్వాత ఆయన ఏ దారి ఎంచుకున్నా అది ఇండియన్ సినిమా బిజినెస్ ను మరో మెట్టు ఎక్కించేలాగే ఉంటుంది. మరి జక్కన్న ఎలాంటి ట్విస్ట్ ఇస్తారో చూడాలి.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Iraq Denies Approving Deadly US-Saudi Strikes on Its Territory



Iraq did not approve deadly US-Saudi strikes on its territory, a government spokesperson said Thursday, after US claims that the attacks against Iran-backed militants were coordinated with Baghdad. "The government did not have any knowledge" of the strikes and "did not approve any attacks on specific sites or groups in Iraq," spokesperson Haider al-Aboudi said on state TV. The US-Saudi strikes on Wednesday killed at least 20 militants, including five Iranians, according to the Hashed al-Shaabi, an armed Iraqi alliance that includes pro-Iran groups.

US President Donald Trump "says those strikes were coordinated with the Iraqi government," a Fox News correspondent said after speaking with the US leader. Aboudi said that Iraqi Prime Minister Ali al-Zaidi's expected visit to Saudi Arabia was "suspended" due to the attacks, which came after Riyadh said its forces had intercepted drones targeting oil facilities, blaming the Iran-backed groups in Iraq.

The strikes follow growing US pressure on Baghdad to disarm those groups, which intervened in support of Tehran during the Middle East war, targeting US facilities in Iraq and across the region. Zaidi, who came to power earlier this year with Trump's blessing, has vowed to ensure those groups hand over their weapons. Tehran-backed armed groups, operating under the umbrella of the Islamic Resistance in Iraq, denied attacking Saudi Arabia, and warned that their response to the attacks in Iraq is "inevitable." Washington and Tehran are Iraq's main allies, but their enmity has long turned the country into a proxy battleground and left successive governments struggling to maintain a delicate balance between the foes.

## Coal Mine Blast in Pakistan Kills at Least 32 Miners, Traps 10 Others



Quetta: An explosion inside a coal mine in southwest Pakistan killed at least 32 miners and trapped 10 others underground in what officials believed to be life-threatening conditions as rescuers raced to reach them.The blast on Thursday was apparently triggered by a buildup of methane gas and occurred on the outskirts of the Baluchistan provincial capital of Quetta, said government mine inspector Ghani Baloch.

The bodies of seven people were recovered hours after the blast, and emergency responders later found 25 more bodies, officials and a provincial disaster management agency said in a statement. It said the search and rescue operation was continuing, with rescue teams working to locate and recover the remaining trapped miners. Baloch said rescue operations would continue until all the trapped miners were found, but he added that officials believed the death toll likely would rise further.

"The chances of finding anyone alive diminish after methane gas explosions because oxygen levels drop to zero, and rescuers are also proceeding cautiously inside the mine," Baloch said. Authorities were handing over the bodies to their families for burial, while relatives of those still trapped waited anxiously for news, Baloch said. Baluchistan's Minister for Mines and Minerals Shoaib Nosherwani said the rescue teams were working under extremely difficult conditions.

Nosherwani expressed condolences to relatives of the victims and said the provincial government would pay compensation of 500,000 Pakistani rupees (about USD 1,800) to the family of each miner killed in the blast. He said authorities would conduct a thorough investigation into the cause of the explosion, and would review mining safety measures. A coal miners' labour union said it suspected negligence led to the explosion and called for action against those responsible. In a statement, the Pakistan Central Mines Labour Federation urged the government to strictly enforce safety regulations and take tough action against companies that violate mine safety laws.

Deadly accidents are common in Pakistan's coal mining industry, particularly in Baluchistan, where many mines lack adequate ventilation, gas monitoring systems and other basic safety measures. Mine workers and labour groups have long accused mine owners of failing to enforce safety regulations or provide adequate protective equipment. Despite the risks and low wages, thousands of miners depend on the coal industry for their livelihoods in Baluchistan, Pakistan's largest but least developed province, where unemployment and poverty remain widespread.

## Rahul to Modi, Shah: You Are India's Past, Protect Its Future



Congress leader Rahul Gandhi on Friday accused Prime Minister Narendra Modi and Home Minister Amit Shah of threatening Gen Z, and said that the duo is "India's past" and should be careful about how they treat the country's future.The Leader of Opposition in the Lok Sabha also alleged that Modi and Shah are behind the filing of FIRs against student protesters and taking down their social media accounts.

"PM Modi and Amit Shah – you cannot threaten Gen Z into silence. First you broke their bones. Now you are filing FIRs and taking down their accounts," Gandhi said on X. "You are India's past. Be careful about how you treat India's future," the former Congress chief said. The remarks came after Modi on Thursday said it has become necessary to bring comprehensive reforms in the education system, both at the Centre and in the states, to tackle the menace of paper leaks, asserting that there would be no mercy shown to gangs playing with the future of children. In a late evening video message on Instagram, shortly after Parliament passed a Bill to amend the anti-paper leak law, the prime minister said that leaks in various examinations have become a major challenge not only for students but also for the Centre and many states. "The Centre and many states have been facing the paper leak problem for several years. The menace has threatened the future of children appearing in various examinations.

"Therefore, it had become necessary to bring comprehensive changes to the education system to deal with the problem," the prime minister said. Referring to the anti-paper leak Bill, which was passed by the Lok Sabha on Wednesday and the Rajya Sabha on Thursday, Modi said that as promised, a strong law is now in place to tackle the issue. "We will not spare the paper leak gangs, paper leak mafia and those playing with the future of children," the prime minister said.

Modi also said that a task force has been constituted, fast-track courts are being set up, and suggestions are being taken from states to strengthen the examination process and prevent irregularities. Parliament on Thursday passed The Public Examination (Prevention of Unfair Means) Amendment Bill, 2026, to amend the 2024 anti-paper leak law by introducing stricter punishments against paper leaks. The Bill was cleared in the Rajya Sabha with a voice vote amid a walkout by several opposition parties from the INDIA bloc.

## India, Bhutan Sign Rs 4,000 Crore Credit Pact, Review Projects



India and Bhutan reviewed the progress of New Delhi-supported development projects in the Himalayan nation during a high-level talk, as the two sides signed a concessional line of credit agreement worth Rs 4,000 crore and expanded cooperation in the health sector.The fifth India-Bhutan Development Cooperation Talks, co-chaired by Foreign Secretary Vikram Misri and his Bhutanese counterpart Dasho Pema Lektup Dorji on Thursday, focused on the implementation of projects under Bhutan's 13th Five-Year Plan, the Indian Embassy in Bhutan said in a social media post.\ The two sides reviewed the progress and implementation of India-supported projects across diverse sectors, it said. Bhutan appreciated India's significant support and its contribution to the country's socio-economic development, the mission said. The two foreign secretaries also virtually inaugurated the Thimphu Ecological Park and the Olakha Park, developed under the "Green Infrastructure and Open Spaces in Thimphu" project funded by India as part of bilateral economic development. An agreement for a concessional line of credit of Rs 4,000 crore (Nu 40 billion) was exchanged between the Export-Import Bank of India and Bhutan's Ministry of Finance to support development initiatives in the country, the embassy said. The two sides also exchanged a memorandum of understanding (MoU) for cooperation in health education and research between the All India Institute of Medical Sciences (AIIMS) and Bhutan's Khesar Gyalpo University of Medical Sciences, it said. As part of India's support for Bhutan's green mobility initiatives, 45 electric vehicles were handed over to the Royal Government of Bhutan. India is Bhutan's largest development partner and has been extending financial and technical assistance for infrastructure, connectivity, education, health and capacity-building projects over the decades. New Delhi has committed support for Bhutan's 13th Five-Year Plan as part of its longstanding development partnership with the neighbouring Himalayan kingdom.

# నెలరోజులు ఓటర్ల జాబితా సవరణ

**ఆగస్టు 1 నుంచి ప్రత్యేక కార్యక్రమం -కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్**



అమలాపురం, జూలై 31(జిఎస్ బి వార్త) : నెలపాటు ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఎస్ఆర్) కార్యక్రమాన్ని ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కొత్త నమోదుకు అవకాశం : ప్రత్యేక సవరణ కాలంలో కొత్త ఓటరు నమోదుకు ఫారం-6, పేర్ల తొలగింపునకు ఫారం-7, వివరాల సవరణలు, చిరునామా మార్పులకు ఫారం-8 ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు (ఎన్ఆర్ఐలు) కూడా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు.

వారానికి ఒకసారి సమావేశాలు : ప్రతి నియోజకవర్గంలో ఈఆర్వోలు, బీఎల్వోలు వారానికి ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, అందిన దరఖాస్తులు, అభ్యర్థనలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

సమన్వయంతో పనిచేయాలి : మండలాల పునర్విభజన, మ్యాపింగ్, పరిధి మార్పులకు సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసి, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, డిఆర్ఓ వీ.సుబ్బారావు జిల్లా పరిపాలన అధికారి కే నాగలక్ష్మి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ వడ్డీ నాగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ డి రామవర్మ, ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ కే వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ టీ నేతాజీ, వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్. వి చంద్రశేఖర్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఎలైట్ చే జిఎంసి మున్సిపల్ పాఠశాలకు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్




కాకినాడ జూలై 31(జిఎస్ బి వార్త) : లయన్స్ క్లబ్ ఎలైట్ క్లబ్ 'సిగ్నేచర్ ప్రాజెక్ట్' లో భాగంగా అన్నమ్మ ఘాటిలోని పూర్వపు లోక్ సభ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి మున్సిపల్ ప్రైమరీ స్కూల్ లో ఉచితంగా మెడికల్ కిట్ (ఫస్ట్ ఎయిడ్ కిట్) ను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి కి క్లబ్ బృందం అందజేశారు. లయన్స్ ఎలైట్ క్లబ్ అడ్మిన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ముంజులూరి విశ్వేశ్వరరావు తమ వ్యక్తి గతంగా సుమారు 7000 రూపాయలకు విలువచేసే 25 పైగా రకాల మందులను అందుబాటులో ఉంచిన ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్టును అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి లయన్స్ ఎలైట్ క్లబ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. లయన్స్ ఎలైట్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. లయన్స్ క్లబ్ ఆశించిన స్థాయిలో విద్యార్థులను విద్యా మరియు క్రీడల పరంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. క్లబ్ అధ్యక్షులు నేదునూరి అనంతేశ్వర శర్మ మాట్లాడుతూ విద్యా బోధనలో ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అందుకే ఇక్కడ విద్యార్థులకు తమ క్లబ్ తరపున సిగ్నేచర్ ప్రాజెక్టులో భాగంగా ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే విధంగా ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ అందజేయడం జరిగిందన్నారు .ఇందుకు సహకరించిన ముంజులూరి విశ్వేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆరోగ్య సేవ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు .పి డి జి ముంజులూరి విశ్వేశ్వర రావు మాట్లాడుతూ క్రీడా విభాగంలో పాల్గొని గాయాల బారిన పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ చికిత్స నిమిత్తం ఈ మెడికల్ కిట్టు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. కాకినాడ నగరపాలక సంస్థల్లో జిఎంసి బాలయోగి ఉన్నత పాఠశాలలో విద్యా ఫలితాలు ప్రశంసించే విధంగా ఉ ందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్తి రవి రెడ్డి ,కోశాధికారి టి శివకుమార్, సభ్యులు మైలవరపు సత్యనారాయణ ,రంగాభట్ల శ్రీనివాస్ ,కటకం శ్రీనివాస్, ఎన్వివి సుబ్రహ్మణ్యం పివి రాఘవరావు, ఎం సాగర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల అంతా లయన్స్ ఎలైట్ క్లబ్బు బృందం సందర్శించి పాఠశాల నిర్వహణపై తీసుకుంటున్న శ్రద్ధను అభినందించారు.

# మలబార్ గోల్డ్ ఏ డైమండ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఎంఎస్ ధోనీ.




కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : ప్రముఖ బంగారు ఆభరణాలు విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ ఏ డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ గా ప్రముఖ క్రికెట్ క్రీడాకారులు ఎంఎస్. ధోనీ ని చేరారు. మలబార్ గోల్డ్ - డైమండ్స్ అతిపెద్ద సమగ్ర వినియోగదారుల ప్రచార కార్యక్రమాల్లో ధోనీ పాల్గొననున్నారని యాజమాన్యం ప్రకటించింది.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 450కి పైగా షోరూమ్ ల ద్వారా ఈ ప్రచారం వినియోగదారులను చేరుకోనుందని వారు తెలిపారు. దేశంలో క్రీడా ప్రముఖుల్లో ఒకరైన ఎంఎస్ ధోనీ, అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత జట్టును ICC నిర్వహించే మూడు వైట్-బాల్ టోర్నమెంట్ లలోనూ విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్. నిజాయితీ, స్థిరత్వం మరియు వినయానికి ప్రతీకగా నిలిచిన ఆయన, 1993లో స్థాపించబడినప్పటి నుంచి గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డ్ ఏ డైమండ్స్ కు ప్రతిరూపంగా నిలుస్తున్నారు మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ ఉండనుంది. ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ ఎంఎస్ ధోనీ తమ బంగారు ఆభరణాలు ఉత్పత్తులపై విస్తృత ప్రచారం చేస్తారని అన్నారు.ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ ఏ డైమండ్స్ వినియోగదారులు నమ్మకమైన ఆభరణాలను ఎంచుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు.

# పండూరులో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

**- మామిడి తాండ్ర తయారీ కుటుంబాలు, రైతులతో మమేకమైన టీడీపీ నాయకులు**
**- కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి "పిల్లి" దంపతులు**



కాకినాడ రూరల్ జూలై 31 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం శు క్రవారం కాకినాడ రూరల్ మండలంలోని పండూరు గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. మామిడి తాండ్ర తయారీకి ప్రసిద్ధి చెందిన ఈ గ్రామంలో టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మామిడి తాండ్ర తయారీపై ఆధారపడిన కుటుంబాలు, రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సూపర్-6 హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మామిడి తాండ్ర తయారీదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెటింగ్, మౌలిక వసతులు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే సంప్రదాయ పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు, క్లస్టర్ కన్వీనర్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, నరసింగరావు రావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు బావిశెట్టి శ్రీను, బావిశెట్టి ప్రసాదు, గుమ్మళ్ల వీరబాబు కూటమి నాయకులు, మహిళలు, యువత, రైతులు, మామిడి తాండ్ర తయారీదారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

**కాకినాడ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్**



కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలో రోడ్లపై చెత్త వేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన నగరంలోని 9వ సర్కిల్ పరిధిలో శానిటేషన్ నిర్వహణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా యాళ్ల రామకృష్ణ వీధిలో ప్రజలు రోడ్లపైనే చెత్త వేస్తున్న విషయాన్ని గమనించిన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని, ఇకపై రోడ్లపై చెత్త వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం రంగనాయుడు వీధి, కల్పన సెంటర్, సినిమా రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వీధుల పరిశుభ్రత, చెత్త సేకరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య తనిఖీల అనంతరం అదనపు కమిషనర్ సంతచెరువు వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించారు. క్యాంటీన్‌లో ప్రజలకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అల్పాహారం చేస్తున్న పౌరులతో నేరుగా మాట్లాడి ఆహార రుచి, పారిశుద్ధ్యం మరియు సేవల నిర్వహణపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సేవల పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. క్యాంటీన్‌లో ఇదే రకమైన పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను ఎల్లప్పుడూ పాటించాలని అక్కడ ఉన్న సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు.

# మహిళల భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన

అడ్డతీగల,(జిఎస్ బి వార్త)జూలై 31: చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ల మధ్య తేడాను తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని అడ్డతీగల సీఐ ఎం.గజేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం అడ్డతీగల మండలంలోని ధాన్యంపాలెం

గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో సిఐ ఎం.గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా లేదా అనుచితంగా తాకినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అపరిచితులను నమ్మకూడదని,అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు,అత్యవసర సహాయ సేవల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొని విద్యార్థులకు భద్రతా సూచనలు అందించారు.



# జర్నలిస్టుల సమస్యలపై జల వనరుల శాఖ మంత్రి రామానాయుడుకి వినతిపత్రం



కాకినాడ, జూలై 31 :(జిఎస్ బి వార్త) : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో ఉన్నాయని, సానుకూలంగా ఉన్న ఆయన వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో ఉన్న ఆయనను శుక్రవారం అన్నవరంలోని వన్ రెస్టారెంట్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు కలిసి జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతకుముందు కాకినాడలోని కలక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్ ముమ్మిడి లక్ష్మణ్, ఏపీబీజేఏ నాయకులు ఎండి అధికార్ తదితరులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టులకు కార్మిక భీమా సదుపాయం, వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతోపాటు జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు, సి ఆర్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో తదనుగుణంగా జిల్లాల్లో సమాచార శాఖను బలోపేతం చేసి జర్నలిస్టులకు అవసరమైన సదుపాయాల కల్పన, జర్నలిస్టుల స్థితిగతుల అధ్యయనం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు, ప్రభుత్వ సారధ్యంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక పునరుద్ధరణ తదితర సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుర్రె త్రినాధ్, సత్య, ప్రగడ రామకృష్ణ, బాబురావు, ప్రవీణ్, బి.లోవరాజు,జి.చిరంజీవి, మాధవ్, దుర్గా శ్రీనివాస్, వై. వెంకట్రావ్, తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ద్వారా ఏలేరుకు నీరు

**ఉపద్రవం నుంచి కాపాడేందుకు రైతులకు ఊతం- మంత్రి నిమ్మల రామానాయుడు**



కాకినాడ, (జిఎస్ బి వార్త ) సూపర్ ఎల్నినో ఉపద్రవం ముంచుకొస్తున్న ప్రస్తుత తరుణంలో కూడా ఏలేరు ఆయకట్టు భూములకు నీరిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా శు క్రవారం ఏలేరు ఆయకట్టు పరిధిలో కాలువల్లో నీటి మట్టాలను తనిఖీ చేశారు.మంత్రితోపాటు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూల,ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ తో కలసి సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు మెయిన్ కెనాల్, తక్షణ మరమ్మతులకు, సిల్ట్ తొలగింపుకు ఓఅండ్ ఎం నిధులు తక్షణ అవసర ప్రాతిపదికగా ఖర్చు చేయాలని స్థానిక అధికారులకు రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. ఏలేరు ప్రాజెక్టు రిజర్వాయర్ స్థానిక నీటి వనరుల ఆధారంగా డిజైన్ చేశారని మంత్రి చెప్పారు. అయితే ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితుల నేపథ్యంలో ఏలేరు జలాల ద్వారా ఆయకట్టు సాగు చేయడం అసాధ్యమని మంత్రి తెలియజేశారు. ఈ నేపథ్యంలో గోదావరి జలాల ను పుష్కర ఎత్తిపోతలతో ఎడమ కాలవ ద్వారా ఏలేరు రిజర్వాయర్ లోకి సాగునీరు పంపి అందించ బోతున్నామని చెప్పారు. నేడు పుష్కర ఎత్తిపోతల పథకం లేకపోతే, ఏలేరుకు చుక్క నీరు వచ్చేది కాదన్నారు.పుష్కర ఎత్తిపోతల రూపకర్త, ముందు చూపు ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని చెప్పారు.. ఏలేరు ఆయికట్టు, అలాగే పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు రైతుల పరిస్థితిపై ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు సూచించారని మంత్రి చెప్పారు. ఎల్ నినో ఉపద్రవాన్నితట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు.ఇరిగేషన్, రెవిన్యూ,వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేసి సాధ్యమైనంత మేర రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ఆయన ఆదేశాలిచ్చారు.అలాగే ఆయకట్టు రైతు సోదరు లంతా ఆరుతడి పంటలు వేసుకోవడం,నీటి పొదుపు ను పాటించడం, చేయాలన్నారు.వీటి కంటే ముందు తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రైతులు ప్రతి ఎకరాకు పంటల బీమా చేయించ మని సలహా ఇచ్చారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు 2026

**గోడపత్రికను ఆవిష్కరించిన కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ కుమార్**

కాకినాడ సిటీ జూలై 31 జి ఎస్ బి : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదిక (ఆంధ్రప్రదేశ్) ప్రతి ఏటా నిర్వహించే "చెకుముకి సైన్స్ సంబరాలు -- 2026" కి సంబంధించిన గోడపత్రిక (పోస్టర్) ను కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి (ఇజుూ) శ్రీ పి. రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి సైన్స్ సంబరాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.?సంబరాల వివరాలు ఏ ముఖ్యమైన తేదీ

అర్హత: 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ పాల్గొనవచ్చు.

మాధ్యమం: ఈ పోటీలు తెలుగు మరియు ఇంగ్లీషు రెండు భాషలలో నిర్వహించబడతాయి.

వివిధ స్థాయిలలో జరిగే తేదీలు: పాఠశాల స్థాయి: ఆగస్టు 20 మండల స్థాయి: సెప్టెంబర్ 08 జిల్లా స్థాయి: సెప్టెంబర్ 27 రాష్ట్ర స్థాయి: నవంబర్ 01, 02, 03 ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీ కె.ఎమ్.ఎమ్.ఆర్.ప్రసాద్, యు.టి.ఎఫ్. సీనియర్ నాయకులు జి.ప్రభాకర వర్మ , జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.హెచ్.పి.వర్మ , యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి వి.వి.రమణ , జిల్లా నాయకులు మోహన్ మురళి, ఎమ్. రామకృష్ణ , కె. ఈశ్వర రావు,ఙజెవివి ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పరిధిలోని సంప్రదింపుల కోసం 8500412734 నంబరును సంప్రదించవచ్చని



# డీఎస్సీ నియామకాల్లో భారీ కుంభకోణం: సీబీఐ విచారణ కోరుతూ జేసీకి వైఎస్ఆర్సీపీ వినతిపత్రం



డియస్సి నియామకాల్లో జరిగిన అవకతవకల పై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాకినాడలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆపూర్వ భరత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి,రీజినల్ కోర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ పేరుతో తీసిన టీచర్ల నియమకాల్లో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. డీఎస్సీ పరీక్ష రాయకుండానే, ఎటువంటి డిగ్రీ అర్హత లేకుండానే.. ఆటల్లో ఎటువంటిప్రతిభకనపర్చకుండానే మ్యాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లిష్, హిందీ టీచర్లుగా చంద్రబాబు సర్కారు వందలాది మందిని నియమించేసిందని ఎత్తి చూపారు. జిల్లా, కాలేజీ, విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో పతకాలు గెలవకపోయినా, ఎమ్మెల్యేలు, ఎంపీలు అధ్యక్షులుగా ఉన్న క్రీడా సంఘాల చేత సర్టిఫికెట్లు ఇప్పించి ఉద్యోగాలు ఇచ్చేశారని ఆధార సహితంగా వివరించారు. ఇందుకోసం జీవో నంబర్ 4, జీవో నంబర్ 47లను తీసుకొచ్చిన చంద్రబాబు సర్కారు నియామక ప్రక్రియ పూర్తికాగానే వాటిని రద్దు చేసి, కొత్త జీవోలు తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. దాదాపు 3.5 లక్షల టీచర్ అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన ఉపాధ్యాయ నియమకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,వైసీపీ కాకినాడ జిల్లా అబ్జర్వర్ సూర్యనారాయణరాజు, మాజీ మంత్రి తోట నరసింహం,మాజీ ఎంపీ వంగ గీతా,పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు,మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత,సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసాన్న సాగర్, మాజీ కౌడ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్), మాజీ కార్పొరేటర్లు రాగిరెడ్డి అరుణ్ కుమార్ (బన్నీ) అల్లి రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రతే మా లక్ష్యం - డీఎస్పీ సిహెచ్.జీవన




"మహిళల భద్రత – మా బాధ్యత... మీ కోసం ఎల్లప్పుడూ మా సేవలు" అనే సందేశంతో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహణ

గోకవరం జూలై 31 జి ఎస్ బి వార్త : మహిళలు, బాలికలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణ, వారి భద్రత మరియు రక్షణే పోలీస్ లక్ష్యం అని నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్.జీవన తెలిపారు. శుక్రవారం గోకవరం మండలంలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ సిహెచ్.జీవన అధ్యక్షతన, కోరుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.ఎస్. మూర్తి గారి పర్యవేక్షణలో గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సిహెచ్.జీవన, కోరుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.ఎస్. మూర్తి, గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ లు 150 మంది జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కి హైస్కూల్ సెంటర్ నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీగా ఆర్టీసీ కాంప్లెక్స్ కు చేరి, అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో డీఎస్పీ కుమారి చి. జీవన, సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి, ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరేట్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రసంగంలో మహిళలు, బాలికలు మరియు చిన్నారులపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా వేధింపులు, దాడులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన భద్రతా యాప్‌లు మరియు టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించి తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న అత్యవసర సేవలు, పోలీస్ హెల్ప్‌లైన్‌లు, శక్తి టీమ్స్ సేవలు మరియు ఇతర భద్రతా సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. అలాగే చిన్నారుల రక్షణ, బాలల హక్కులు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు మరియు ప్రజలకు సూచనలు చేశారు. సమాజంలో మహిళలు మరియు పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరేట్ మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ప్రజా రవాణాలో ప్రయాణించే మహిళలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన ర్యాలీ మరియు బహిరంగ సభకు ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వివిధ శాఖల అధికారులు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాకంబరి అవతారంలో పల్లాలమ్మ తల్లి

పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం అచ్యుతపురత్రయం గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకుని శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన పల్లాలమ్మ తల్లి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ మాట్లాడుతూ పెదపూడి మండలం అచ్చుతాపురత్రయం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ పల్లాలమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి శుక్రవారం శాకంబరి అలంకరణ చెయ్యడం జరిగిందని, అమ్మవారు అందరికీ కూడా అన్న వస్త్రాలకు లోటు లేకుండా ఈ గ్రామంలోనూ,రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఉండేటువంటి జీవులందరికీ కూడా అన్న వస్త్రాలకు లోటు లేకుండా ఉండాలని చెప్పి అమ్మవారిని శాకాంబరి అలంకరణ చెయ్యడం జరిగిందని, ఆషాడ మాసంలో శాకంబరి అవతారంలో ప్రతి గ్రామ దేవత కూడా దర్శనం ఇవ్వడం జరుగుతుందని, వర్షాల వల్ల పంటలు,కాయగూరలు, పండ్లు ముందు అమ్మవారికి శాకంబరి అవతారం చేసి ఆ తర్వాత ఆ కూరగాయలను గ్రామంలో ఉన్న భక్తులందరికీ పంచడం జరుగుతుందని, ఇటువంటి మహత్తరమైన కార్యక్రమం గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం చెయ్యడం జరిగింది. దేశమంతా కూడా సుభిక్షంగా ఉండాలని చెప్పి అమ్మవారిని కోరడం జరిగిందని ఆలయ అర్చకులు పవన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడబాల పెద్దకాపు, అడబాల చందర్రావు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజానగరంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం



రాజానగరం (కోరుకొండ) జూలై 31 (జి ఎస్ బి వార్త) : ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం కోరుతూ శుక్రవారం నియోజకవర్గం ప్రధాన కేంద్రం రాజానగరం లో తాసిల్దార్ చంద్రు దివ్య భారతికి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల కు ఆరోగ్య భీమా, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టులకు పింఛన్లు, ఏసి ప్రయాణం, మీడియా అకాడమీ కి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కార్మిక బీమా సదుపాయం తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సంఘం యొక్క రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కెవివి సత్యనారాయణ, ఎంఎస్ఆర్ శ్రీనివాసరావు, గాడి రాజారావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు నీలం ఈశ్వరరావు, కుంచే నరసింహారావు, , సయ్యద్ కరీముల్లా పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ ఆలయంలో వైభవంగా "ఖడ్గమాల" పూజలు

## ఘనంగా చండీ హోమం

## హోమం నందు పాల్గొన్న దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్



అన్నవరం,(జి ఎస్ బి వార్త), జులై – 31 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ఖడ్గమాల పూజలు,చండీహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన ఆర్జిత సేవగా ప్రారంభమైన ఖడ్గమాల పూజలు ఉదయం 7.30 నుండి 8.30 వరకూ నిర్వహించారు. 1116/- రూపాయల టిక్కెట్ రుసుముతో పలువురు భక్తులు ఖడ్గమాల పూజలలో పాల్గొన్నారు. పూజలు అనంతరం వారందరికీ అమ్మవారి రాగి రూపు,కంకణం,అమ్మవారి కుంకుమ,శేషవస్త్రం, 250 గ్రాముల పులిహోర ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఉదయం 9 గంటలకు అమ్మవారికి చండీహోమం ప్రారంభించారు. ఈసందర్బంగా పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం,మండపారాధన,అమ్మవారికి మూల మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు. హోమం వద్ద విశేష పూజలు అనంతరం ఉదయం 11 గంటలకు అర్చకులు, ఋత్వికులు, దేవస్థానం చైర్మన్ రోహిత్ హోమ గుండంలో పవిత్ర ద్రవ్యాలు సమర్పించి చండీహోమానికి ఘనంగా పూర్ణాహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వెంకట్రావు వ్రతపురోహితులు మరియు వేదపండితులు,ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోరుకొండలో లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం



కోరుకొండ జూలై 31 (జి ఎస్ బి వార్త) : ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం కోరుతూ శుక్రవారం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల కు ఆరోగ్య భీమా, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టులకు పింఛన్లు, ఏసి ప్రయాణం, మీడియా అకాడమీ కి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కార్మిక బీమా సదుపాయం తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సంఘం యొక్క రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు తాసిల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కుంచే నరసింహారావు, సూరిశెట్టి రాంబాబు, బొడ్డేటి నాగేశ్వరరావు, కుంచే వినోద్ పాల్గొన్నారు.

# కోరుకొండలో నియోజకవర్గ స్థాయి బిజెపి సంస్థగత సమావేశం..

కోరుకొండ జూలై 31 (జి ఎస్ బి వార్త) బి.జె.పి. సంస్థాగత సమావేశం గురువారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి ఎక్కువ స్థానాలలో పోటీ చేసి విజయవంతం అవ్వడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ఎన్ని కుట్రలో కుతంత్రాలు ప్రతిపక్షాలు పండినప్పటికీ భారతీయ జనతా పార్టీ మరింత విజయాన్ని పొందుతుందని అన్నారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు హాజరై ప్రసంగించారు. రైతు సంక్షేమం, పార్టీ సంస్థాగత నిబంధనలు మరియు క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.జె.పి. అధ్యక్షుడు నాగేంద్ర ఎ.పి.ఆర్. చౌదరి అడపా సుధీర్ కుమార్, పేపకాయల కాశి, వీ.ా.=.ఖ. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మద్దిపాటి రజని , మోది సత్తిబాబు, నీరుకొండ వీరన్న చౌదరి, శివ నాగరాజు శ్రీ విద్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# విద్యాధికారి వేణుగోపాల్ కు సత్కారం



యు కొత్తపల్లి జూలై 31(జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండల విద్యాశాఖాదికారి (1) పదవీవిరమణ సందర్భంగా కొత్తపల్లి మండలం పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో వేణుగోపాల్ ను ఘనంగా సత్కరించారు. కొత్తపల్లి మండల విద్యాధికారిగా సేవలందించిన. బుర్రవేణుగోపాల్ ను మండల తాసిల్దార్ చిన్నారావు, ఎంపీడీవో లక్ష్మిరెడ్డి, విద్యాశాఖ అధికారి (2) పైడిరాజు,వ్యవసాయాధికారి జోగిరాజు, ఏపీఓ కొండలరావు, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, గోవిందరాజులు పూల మాలలు వేసి దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. తొలుత వేణుగోపాల్ ను ఉద్దేశించి అధికారులు ప్రసంగిస్తూ విధి నిర్వహ అనంతరం సన్మాన గ్రహీత వేణుగోపాల్ మాట్లాడుతూతన 33 ఏళ్ల ఉపాధ్యాయఉద్యోగ సర్వీసులో ఎదురైన ప్రతి విషయాన్ని సభాముఖంగా తెలియజేశారు. గుంటూరు నుండి ప్రారంభమైన వేణుగోపాల్ మజిలీలో భాగంగా పెదపూడి మండలం లో విద్యాధికారిగా అవకాశం వచ్చి పిఠాపురం ఆర్ఆర్బి హెచ్అర్ వంటి జిల్లా పరిషత్పనిచేసి ఉన్నత పాఠశాలలో కొత్తపల్లిమండలంలో రిటైర్మెంట్ పొందే వరకు ఎన్నో ఎత్తుపల్లాలను చూశానని పేర్కొన్నారు. ఉద్యోగ ధర్మంలో భాగంగా ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ అనంతరం ఆయన కుటుంబంతో ఆయురారోగ్యాలతో జీవించాలని పలువురు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు తెలుగునాడు ఉపాధ్యాయ (టి యన్ యు స్ )నాయకులు సిద్దాంతపు బెన్ జాన్సన్ , టి పెద్దబ్బాయి, వివిఎన్ గణేస్వర రావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ సిబ్బంది,ఉపాధి హామీ పథక సిబ్బంది, శేష జీవితాన్ని ఆనందమయంగా సాగాలని వీడ్కోలు తెలియజేశారు

# గాజుల అలంకరణతో దర్శణమిచ్చిన అన్నవరం మరిడమ్మతల్లి

## అ3మ్మవారికి ఆషాడం సారె సమర్పణ



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై –31 : ఆషాడ మాస వేడుకలలో బాగంగా అన్నవరంలో వెలసిన మరిడమ్మతల్లి శుక్రవారం రంగురంగుల గాజుల అలంకరణతో దేద్వీపమానంగా భక్తులకు దర్శణమిచ్చారు. ఈసందర్బంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారిని దర్శించుటకు భక్తజనం తరలి రావడంతో ఆలయం రద్దీగా మారింది. సారె సమర్పణ స్థానిక ఆడపడుచులు ఆషాడ మాసం పురస్కరించుకొని రకరకాల పిండివంటలు, చీరలు రవికల వస్త్రాలు, పసుపు, కుంకుమతో అమ్మవారికి వైభవంగా సారె సమర్పించారు.

# రత్నగిరిపై ఘనంగా ముగిసిన వరుణయాగం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 31 : రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయములో చేపట్టిన వరుణయాగం శుక్రవారంతో ఘనంగా ముగిసింది. గత మూడు రోజులుగా దేవాలయ ప్రాంగణంలో అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో వరుణ జపాలు, హోమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భాగంగా చివరి రోజున కూడా వరుణ దేవుని అనుగ్రహం కోసం వర్షాలకు అధిపతి అయిన ఋష్యశృంగ మహర్షి ప్రతిమతో స్వామివారి మూలవిరాట్ ప్రాకారం చుట్టూ భక్తిశ్రద్ధలతో ముమ్మార్లు ప్రదక్షిణ చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళధ్వనుల నడుమ, శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి వరుణయజ్ఞాన్ని సంపూర్ణం గావించారు. ఈ మూడురోజులు పూజలు నిర్వహించిన ఋష్యశృంగ మహర్షి ప్రతిమను పల్లకిలో కొండపై నుండి ఘాట్ రోడ్డు మీదుగా పంపా సరోవరానికి తోడ్కొని వచ్చి, రాష్ట్రం అన్ని విధాలుగా సుబిక్షంగా ఉండాలని అర్చకస్వాములు యావన్మందీ కోరుతూ పంపాలో నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సమాచార శాఖలో 32 ఏళ్ల ఇంజనీర్ శ్రీనివాస్ సేవలకు ఘన వీడ్కోలు

**రాజమహేంద్రవరం, జూలై 31** : సమాచార శాఖలో టెక్నికల్ విభాగంలో 32 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించిన సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ కాజా శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం వైటీసీలోని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 1994 అక్టోబరులో ఏలూరులో సమాచార పౌర సంబంధాల శాఖ లో టెక్నిషియన్‌గా సేవలు ప్రారంభించిన ఆయన, అనంతరం వివిధ హోదాల్లో పనిచేస్తూ సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్‌గా పదవీ విరమణ పొందారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీఐపీఆర్వో కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సమాచార శాఖ టెక్నికల్ విభాగంలో విధులు నిర్వహించడం కత్తిమీద సాము వంటిదని, అలాంటి బాధ్యతలను కాజా శ్రీనివాస్ మూడు దశాబ్దాలకు పైగా సమర్థవంతంగా నిర్వహించి అందరి అభిమానం పొందారని తెలిపారు. విధి నిర్వహణలో ఆయన క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, సహచరులతో కలిసిమెలసి పనిచేసే తత్వం అందరికీ ఆదర్శమన్నారు. పదవీ విరమణ అనంతర జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది కాజా శ్రీనివాస్ అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. శాఖ అభివృద్ధికి ఆయన అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులు, సిబ్బందికి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో డీపీఆర్వో పి. రవి, డివిజనల్ పీఆర్వో ఎం. లక్ష్మణాచార్యులు, రిటైర్డ్ డీపీఆర్వో ఐ. కాశయ్య, సీనియర్ అసిస్టెంట్ కనకవల్లి, భావన, వై. అభిరామ్‌తో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది కె. శాంతి కుమారి, ఎస్.కె. బషీర్, కృష్ణవేణి, కె.వి. రమణ, కె. పద్మ, ఆర్‌కేసీ వర్మ, కె. భాను ప్రకాష్, బుల్లియమ్మ, జి. ప్రేమ్ కుమార్, ఎస్.కె. జానీ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.